నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ఆదివారం
12 మార్చి 2017

# అంతరిక్షరంగంలో ధృవతార
# కల్పనా చావ్లా



# చైర్మన్‌తో ముఖాముఖి



**నూకారపు సూర్యప్రకాశరావు**
చైర్మన్, సూర్య తెలుగు దిన పత్రిక

**ప్ర: ఇంధనం, నీటివనరుల కొరత తీవ్రస్థాయిలో ఉన్నాయి. రోజురోజుకూ సహజవనరులు తరిగిపోతున్నాయి. జనాభా మాత్రం రెట్టింపవుతోంది. రాబోయే తరం ఊహించుకుంటేనే భయం వేస్తోంది. సౌరవిద్యుత్ పట్ల ఇంకా ప్రజలలో పూర్తి స్థాయి అవగాహన లేదు. పవన విద్యుత్ వలన కలిగే ఉపయోగాలు కూడా జనాలకు తెలియదు. జనాలకు అర్థం అయ్యేలా అవగాహన కల్పిస్తే బాగుంటుంది?**

– ఎన్.పార్వతి, హైదరాబాద్

జ: సౌరవిద్యుత్ ఉత్పాదనవల్ల అనేక సౌలభ్యాలు ఉన్నాయి. సౌరశక్తి పుష్కలం... అనంతం. కాబట్టి, ఎక్కువ తక్కువ వంటి వినియోగ సమస్యలు ఎదురు కావు. వాడుకున్నవారికి వాడుకున్నంత. ప్రస్తుతం దేశంలో 65 శాతం విద్యుత్తు శిలాజ ఇంధనాల ద్వారానే ఉత్పత్తి అవుతోంది. ఈ పరిస్థితి ఇకముందూ కొనసాగే అవకాశముంది. భవిష్యత్తులో శిలాజ ఇంధనాలు తరిగిపోతే విద్యుత్ కష్టాలు అనివార్యమవుతాయి. అందువల్ల విద్యుత్ సుస్థిరతకు పునరుత్పాదక ఇంధన వనరుల వినియోగం తప్పనిసరి. అందుకు పవన, సౌర విద్యుత్తులే ఇప్పుడున్న ప్రత్యామ్నాయాలు. పవన విద్యుత్తులో ప్రపంచంలో మనదేశం అయిదో స్థానంలో ఉంది. సుమారు 23 వేల మెగావాట్ల పవన విద్యుత్ స్థాపక సామర్థ్యం దేశంలో ఉంది. అలాగే 750 గిగావాట్ల సౌర విద్యుత్ ఉత్పాదనకు అవ కాశం ఉందన్నది అంచనా. సూర్యకిరణాల వేడి కారణంగా ఆరుబయట ఆరేసిన తడి వస్త్రాలు పొడి అవుతాయి. అలాగే, సౌరఫలకాలు సౌరశక్తిని పీల్చుకుని విద్యుత్తును ఉత్పత్తి చేస్తాయి. వేడి నీటి కోసం సౌరశక్తి వాటర్ హీటర్స్ గురించి మనకు తెలిసిందే. కర్బన ఉద్గారాలతో పర్యావరణనికి ఏర్పడుతున్న ముప్పు నేపథ్యంలో పునరుత్పాదక ఇంధన వనరులను వినియోగించుకోవడంపై ఇప్పుడు అందరి దృష్టి పడింది. 2008 జూన్‌లోనే నాటి ప్రధాని మన్మోహన్ సింగ్ వాతావరణ మార్పులను దృష్టిలో పెట్టుకుని జాతీయ కార్యాచరణ ప్రణాళికను ఆవిష్కరించారు. అందులో తొలి ప్రాధాన్యం సౌర విద్యుత్ ఉత్పాదనకు ఇచ్చారు. జవహర్‌లాల్ నెహ్రూ జాతీయ సౌర విద్యుత్ మిషన్‌ను ఏర్పాటు చేశారు. కాకపోతే, అప్పటి 20 వేల మెగావాట్ల లక్ష్యం ఇప్పుడు లక్ష మెగావాట్లు అయింది.

జ: సర్కారియా కమిషన్ సిఫార్సులను ఖాతరు చేయకుండా ట్రైబ్యునల్ ఏర్పాటులో కేంద్రప్రభుత్వ జాప్యం, తీర్పు ఇవ్వడంలో ఆలస్యం సర్వసాధారణమైపోయాయి. సభ్య రాష్ట్రాలకు ట్రైబ్యునల్ కేటాయించిన కృష్ణా జలాల విడుదల, వినియోగాన్ని నియంత్రించి, క్రమబద్ధీకరించడానికి ట్రైబ్యునల్–2 ఒక అంతర్రాష్ట్ర సంస్థను ఏర్పాటు చేసింది. అలా ఒక నియంత్రణ సంస్థను ఏర్పాటుచేసే అధికారం 1956నాటి చట్టంలోని విభాగం–6 ప్రకారం కేంద్రప్రభుత్వానికి ఉంటుందేకాని, ట్రైబ్యునల్‌కి ఉండదని రాష్ట్రాలు అభ్యంతరం తెలియజేశాయి. అదీగాక, అవసరమైన సిబ్బంది, విధులతోపాటు నేరాలకు శిక్ష విధించే అధికారాన్ని కట్టబెట్టినప్పుడే కృష్ణా జలాల విభజన అమలు బోర్డు సమర్థంగా పనిచేయగలుగుతుంది. ప్రస్తుతం అటువంటి అధికారాలు, అవసరమైన సిబ్బంది లేనందువల్ల ఆ బోర్డు సమర్థంగా తన విధ్యుక్త ధర్మాన్ని నిర్వహించలేకపోతోంది. ట్రైబ్యునళ్ల తీర్పులు అమలులోకి రావాలంటే కేంద్రసర్కారు చొరవ ఎంతో కీలకం. నదీజలాల వివాదాలకు సంబంధించిన సర్కారియా కమిషన్ సిఫార్సులను కేంద్రం కట్టుదిట్టంగా అమలుపరచాలి. నిర్ణీత కాలంలో ట్రైబ్యునళ్లు తీర్పులు ఇచ్చేలా చేసి, వాటిని కార్యాచరణ దిశగా నడిపించాలి. కృష్ణాజలాల విభజన అమలుకు సంస్థను చట్టం ప్రకారం కేంద్రప్రభుత్వం నియమించి, దానికి అవసరమైన సిబ్బందిని, నిధులను, నేరాలకు తగిన శిక్షలను విధించే అధికారాలను సమకూర్చి, ఆ సంస్థను బలోపేతం చేయాలి. ప్రస్తుతం ట్రైబ్యునళ్ల పరిశీలనలు, విచారణలు సుప్రీంకోర్టులో వాద, ప్రతివాదాలు ఒక వారం జరిగితే మూడు, నాలుగు నెలలు వాయిదాపడి, తీరిగ్గా జరుగుతున్నాయి. దీనివల్ల నదీజల వివాదాలు ఎన్నేళ్లు గడచినా ముడివడక కొనసాగుతూనే ఉన్నాయి. ఈ వివాదాల పరిష్కారం ఆలస్యమైనకొద్దీ రాష్ట్రాల మధ్య స్పర్థలు రగులుతూనే ఉంటాయి. న్యాయ నిర్ణయంలోని జాప్యం, న్యాయ నిరాకరణతో సమానమన్నది న్యాయశాస్త్రంలోని ముఖ్యసూత్రం. కాబట్టి, సుప్రీంకోర్టు, కేంద్రప్రభుత్వం, ట్రైబ్యునళ్లు ఈ న్యాయసూత్రాన్ని పాటించి, నదీజల వివాదాలను సాధ్యమైనంత త్వరలో పరిష్కరించినప్పుడే రాష్ట్రాల మధ్య సామరస్యం, సుహృద్భావం ఏర్పడి, దేశం ప్రగతిపథంలో పయనిస్తుంది.

**ప్ర: నోట్ల రద్దుతో ముందు ముందు ప్రయోజనాలు ఎన్ని ఉన్నా...ప్రస్తుతం మాత్రం ఎక్కువగా అతివలు కష్టాలపాలవుతున్నారు. ఢిల్లీ పెద్దలకు ఇవన్నీ చిన్న విషయాలు...దానికితోడు చంద్రబాబులాంటి బాధ్యతాయుత నేతలు కూడా పెద్దనోట్లను తానే రద్దుచేయించినట్లు గొప్పగా చెప్పుకుంటున్నారు...నగదు రహిత లావాదేవీలకు రమ్మని చాలా ఈజీగా సూచనలు ఇస్తున్నారు...ఇవన్నీ అమలులో సాధ్యమయ్యేవేనా?**

–ఎన్.గోపీకిషన్, సురారం

జ: బాధ్యతాయుతమైన స్థానాల్లో ఉండే పెద్దలు ఆచి తూచి మాట్లాడాలంటారు. లేకపోతే అభాసుపాలవుతారు. మోడీ ప్రభుత్వం పెద్ద నోట్లను రద్దు చేసిన వెంటనే ఎపి సిఎం చంద్రబాబు స్వాగతించారు. పెద్దనోట్లను రద్దు చేయాలని తానెప్పుడో మోడీకి లేఖ రాసినట్లు ఆయన గొప్ప కబుర్లు చెప్పారు. నోట్లరద్దుతో చంద్రబాబు అనేక సార్లు మాటలు మార్చారు. ప్రజలు ఇక్కట్లు పడుతున్నారన్నారు. రెండు వేల రూపాయల నోట్లనూ రద్దు చేయాలన్నారు. నగదును సరిగా పంపిణీ చేయడం లేదంటూ బ్యాంకు ఉద్యోగులపై మండిపడ్డారు. కరెన్సీ కష్టాలపై ప్రతిరోజూ సమీక్షలు చేస్తూ సలహాలు ఇస్తున్నారు. చివరకు ఆయన ఏమి ఏమి మాట్లాడుతున్నారో తెలియడం లేదని అధికారులు అయోమయంలో పడుతున్నారు. బ్యాంకర్లపై చంద్రబాబు చేసిన వ్యాఖ్యలపై బ్యాంకు ఉద్యోగుల సంఘాలు నిరసన వ్యక్తం చేస్తున్నాయి. కీలక పదవుల్లో ఉండేవారు ఆచితూచి మాట్లాడకుంటే అవస్థలు తప్పవు మరి.

**మెయిల్ అడ్రస్**
SPR publications, Surya Soudha, Plot.No: 185,
M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar,
Chandanayak Thanda, Madhapur, Opp: Hi-Tech City, Hyderabad - 500 072

# లెజెండ్



**కెమిస్ట్రీ రంగంలో విప్లవాత్మకమైన మార్పులు తెచ్చి శాస్త్రీయ జ్ఞానాన్ని సామాన్య మానవుని ఉపయోగానికి తేవడమే కాక, సైన్సు సామాన్య ప్రజలలో వ్యాప్తికి నిరంతరం కృషిసల్పిన గొప్పవ్యక్తి హంఫ్రీడేవీ, సామన్య కుటుంబంలో జన్మించి, చదువుకోవడానికి, డిగ్రీలు పొందడానికి అవకాశం లేకపోయినా, తన స్వయం ప్రతిభ ద్వారా సైన్సు పురోగతికి ఎంతగానో తోడ్పడ్డాడు.**

## సేఫ్టీల్యాప్‌కు ఊపిరిపోసిన మహనీయుడు

### నేడు హంఫ్రీడేవీ వర్థంతి

హంఫ్రీడేవీ ఇంగ్లండులోని కార్నెవాల్‌లో పెన్‌జన్స్‌లో 1778 డిసెంబరు 17న జన్మించాడు. ఒక పేద వడ్రంగి కుటుంబంలో జన్మించిన దేవీ ఎలిమెంటరీ స్కూలుకు మించి చదువుకొనే అవకాశం లేకపోయింది. ఒక ఫార్మసిస్టుగా మందుల దుకాణంలో చేరినప్పటికీ అతని జ్ఞానతృష్ణ చల్లారలేదు. తనకి తీరిక వున్నప్పుడల్లా చాలా విస్తృతంగా వివిధ విషయాలు చదివాడు. కెమిస్ట్రీ అతనిని ఎంతగానో ఆకర్షించింది. ఎంతో మందితో పరిచయం పెంచుకున్నాడు. జేమ్స్‌వాట్ కొడుకుతో పరిచయం అయింది. అతను దేవీని రాయల్ సొసైటీ అధ్యక్షునికి పరిచయం చేశాడు. క్రొత్త కొత్త విషయాలు కనుగొంటూ, తన 20వ ఏటనే మెడికల్ న్యూమాటిక్స్ సంస్థకు డెరెక్టర్ అయ్యాడు.

**లాఫింగ్ గ్యాస్:** స్వయం కృషితో పైకి వచ్చిన దేవీ 1799లో నైట్రస్ ఆక్సైడన్ తయారు చేయడమేకాక, దానిని కొంత తాను పీల్చి ఫలితాలు చూశాడు. అది పీల్చగానే తనకు నొప్పి తెలియకుండా పోయింది. చిన్న చిన్న ఆపరేషనులు చేయడానికి ఈ నైట్రస్ ఆక్సైడ్ పీలిస్తే, చాలా ఉపయోగకరం అని అతను చెప్పినప్పటికీ, వెంటనే దానిని ఎవరూ అనుసరించలేదు. అయినా అతనికి దేశ విదేశాలలో ఖ్యాతి తెచ్చింది. తరువాత 50 సంవత్సరాలకు దేవీ చెప్పిన "లాఫింగ్ గ్యాస్" ను హోరాన్ వెల్స్ అనే అమెరికన్ దంతవైద్యుడు పళ్ళు పీకడానికి ఉపయోగించి ప్రచారంలోకి తెచ్చాడు.

**రాయల్ సంస్థలో ఆకట్టుకున్న ఉపన్యాసం:** లండనులో ప్రారంభమైన రాయల్ ఇన్‌స్టిట్యూషన్‌లో యువకుడైన దేవీని కెమిస్ట్రీపై ఉపన్యాసాలు యివ్వమని ఆహ్వానించారు. అత్యంత ప్రతిభావంతుడు దేవీ ఆ రాయల్ సంస్థలో యిచ్చిన ఉపన్యాసాలు ఎంతగానో ఆకర్షించాయి. దేవీని ఆసంస్థలో ప్రొఫెసర్‌గా నియమించారు. ఇది అతని విశిష్టతకు అతని పరిశోధనల ప్రాధాన్యతకు తార్కాణం. కెమిస్ట్రీని నిత్య జీవితానికి అన్వయించాలని పూనుకొన్నాడు. పది సంవత్సరాల పాటు అగ్రికల్చర్ కెమిస్ట్రీపై ఉపన్యాసాలు యివ్వడమే కాక, కెమికల్ ఫెర్టిలైజర్స్ రూపొందించడంలో ప్రముఖపాత్ర వహించాడు.

ఎలక్ట్రిసిటీని కెమిస్ట్రీ రంగంలో ఉపయోగించి విప్లవాత్మకమైన విజయాలు సాధించాడు. అతి మంచి ఎలక్ట్రికల్ బ్యాటరీ అతని వద్ద ఉండేది. దాని సహాయంతో అతను అల్కలీలు వంటి కెమికల్ కాంపౌండ్ కనుగొన్నాడు. ఆక్సిజన్, మెటాలిక్ బేసెస్ కలవడం వలన ఇవి ఏర్పడుతున్నాయని కనిపెట్టాడు. ఎలక్ట్రిసిటీ సహాయంతో కెమికల్ కాంపౌండులను విడగొట్టాడు. దానితో ఎలిమెంటరీ మెటల్స్‌ను పొటాషియం, సోడియం, మెగ్నీషియం, కాల్షియం, సోనియం, బేరియం వంటివి కనుగొని విప్లవాత్మకమైన మార్పులు తెచ్చాడు. దేవీ 47 ఎలిమెంటులను కనుగొని చరిత్ర సృష్టించాడు. దేవీ కనుగొన్న మరో గొప్ప విషయం క్లోరిన్ ఒక ఎలిమెంటు అని. అంతేకాదు, హైడ్రోక్లోరిక్ యాసిడ్ అనేది క్లోరిన్. హైడ్రోజన్ యొక్క కాంపౌండు అని నిరూపించాడు.

ఈ రకంగా చెప్పడం ఆనాడు ప్రచారంలో వున్న అభిప్రాయాలకు భిన్నంగా వుంది. కొందరు అతని ప్రతిభ చూసి ఓర్వలేకపోయారు. కాని, నిజం అనేది దాచేస్తే దాగని సత్యం. దేవి విమర్శలను లెక్కపెట్టక తన పరిశోధనలలో మునిగి తేలుతూ సామాన్యుల జీవితం మరింత సౌఖ్యవంతం చేయడానికి పూనుకొన్నాడు.

ఎలక్ట్రో కెమికల్ పద్ధతి వినియోగించి పోటాషియం కనుగొన్నాడు. అందరు శాస్త్రజ్ఞుల కంటే ఎక్కువ ఎలిమెంట్స్ దేవీ కనుగొన్నాడు. అల్యూమినియం ఒక్కటే తాను కనుగొనలేక పోయాడు. దేవీ ఉపయోగించిన ఎలక్ట్రో కెమికల్ పద్ధతిని అనుసరించే 1886లో అల్యూమినియం ను ఆక్సైడ్ నుండి అల్యూమినియం చార్లెస్ హాల్ కనుగొన్నాడు.

**నెపోలియన్‌చే మెడల్ ప్రదానం:** దేవీ పొటాషియం కనుగొన్నందుకు అతను ఇంగ్లీషువాడైనా, ఫ్రెంచి చక్రవర్తి నెపోలియన్ ఫ్రెంచి ఇన్‌స్టిట్యూట్ మెడల్‌ను అతనికి బహూకరించాడు. అప్పుడు ఇంగ్లండుకు – ఫ్రాన్సుకు యుద్ధం జరుగుతోంది. కానీ రాజకీయ వైరంతో నిమిత్తం లేకుండా, గొప్పశాస్త్రజ్ఞుడైన దేవీని ప్రత్యేకంగా ఫ్రాన్సుకు ఆహ్వానించి అతనిని నెపోలియన్ చక్రవర్తి సత్కరించడం అపూర్వం, అప్పుడు దేవీ వయస్సు కేవలం 30 సంవత్సరాలు.

దేవీ కనుగొన్న మరో గొప్ప సాధనం ఆర్క్‌లాంప్. 1809లో రాయల్ ఇన్‌స్టిట్యూట్‌లో దేవీ దీనిని ప్రదర్శించాడు. అతి శక్తివంతమైన లైట్ దేవీ కనుగొన్న ఆర్క్ లాంప్. సైన్స్ రంగంలో తరువాత గొప్పనిష్ణాతునిగా రూపొందిన మైకేల్ ఫారడే, దేవీ యిచ్చే ఉపన్యాసాలకు హాజరయ్యేవాడు. 1812లో అప్పుడు 21 సంవత్సరాల నవ యువకుడైన ఫారడే తాను విన్న దేవీ ఉపన్యాసాలన్నింటినీ వ్రాసి తీసుకువచ్చి దేవీకి యిచ్చాడు. అతని గ్రహణ శక్తికి,శక్తి సామార్థ్యాలకూ మెచ్చి ఫారడేను తన దగ్గర పరిశోధనలో భాగస్వామిని చేశాడు. ఈ విధంగా మరో తార ఉద్భవించింది. ఫారడే గురువును మించిన శిష్యుడయ్యాడు.

ఆ రోజులలో బొగ్గు గనులలో పనిచేసే కార్మికులు ఉపయోగించే దీపాల వలన గ్యాస్ పేలి ఎంతోమంది ప్రాణాలు పోతూవుండేవి. ఈ ప్రమాదాలు ఎలాగ తగ్గించడం అనేది అతనికి ఛాలెంజ్. దేవీ సైన్సును టెక్నాలజీగా మార్చగల సమర్ధుడు. చివరకు ఒక "సేఫ్టీల్యాంప్"ని తయారు చేశాడు.



శిశువు హాయిగా నిద్రించే ఉయ్యాల, మృతుడు శాశ్వతంగా నిద్రించే సమాధి, ఈ రెంటిపైనా మెరిసే తార మానవుడి ఆశ. -అరవింద యోగి

నవకవిత్వం

## మోహనరాగం

ఒక బలీయమైన కోర్కె మొలకెత్తి
వెంటాడి వేధించి నీతో
స్నేహానికి ఊపిరులూదింది
స్నేహ పరిమళ ప్రవాహంలో
ఒక సుందరస్వప్నం..

చిటికెన వేలు పట్టుకోని
నీకంటే ఒక అడుగు వెనకవేస్తూ
ఎప్పుడూ అబద్ధాలాడని నేను
మొదటిదీ చివరిదీ అబద్ధమాడి

నా ప్రియసఖుడా!
రెప్పలు మూతపడుట లేదు
మంచినీళ్ళు గుటక పడుటలేదు
నువ్వెక్కడున్నావో జాడతెలియక
మనసు మనసులో లేక
కాలానికి కళ్ళతికించి
నీకోసం ఎదురుచూస్తున్నా
ఊరుతల్లిలా...

రారా!
నా అమాయక చక్రవర్తి!!
నీ కళ్ళలో నా ప్రతిబింబాన్ని
చూసుకోని మృదువుగా



నిన్ను విడిచి వెళ్ళలేక
తడబడుతూ వెళ్ళిన బాధాతప్త
క్షణం ఇప్పటికీ వేదనాభరితమే!

వెన్నెల పూలారబోసి
ఒక సంచలిత మోహన రాగాన్నై
నా సౌందర్యరూపాన్ని ప్రేమగా
మనసారా నీకు అర్పించుకోని
ఎన్నేళ్ళయిందోగాని
తవ్వినకోద్ది విచ్చుకుంటూ
ఉబికివచ్చే సంతోష ఆనవా
ళ్ళింకా
ఇంకిపోనే లేదు...

స్పర్శించి
చిర్నవుల్ని కొప్పులో
తురుముకోవాలని ఉంది..

మూడుపొద్దులా
మొగలిపూల వాసనల్లో బంధీ
లమై
అమావాస్య చీకటి నుండి
సంకల్ప బలంతో
బయట పడాలనుంది..!?

– కె.విల్సన్‌రావు

## రన్నింగ్ వాయిస్

### పజిల్స్ పెంచాలి

ఈ వారం వింతలు విశేషాలు ఎంతగానో బాగున్నాయి. వాస్తు సమాధానాలు సంతృప్తికరంగా ఉంటున్నాయి. న్యూమరాలజీ ద్వారా సమస్యలను పరిష్కరించుకుంటున్నాము. చక్కని శీర్షికను ఇలాగే కొనసాగించండి. పిల్లల పేజీలు పెంచితే బాగుంటుంది. ఎక్కువగా పజిల్స్ ఇస్తే మరింత బాగుంటుంది.

–హేమంత్, మౌలాలి

### కలర్ పేజీలు

కవర్ పేజీ కథనం సందర్భోచితంగా ఉంటోంది. పబ్లిక్‌ను ఇన్‌వాల్వ్ చేసే శీర్షికలు ఇస్తే బాగుంటుంది. అలాగే పాఠకుల అనుభవాలతో కూడిన ఓ శీర్షిక నిర్వహించండి. యూత్‌ను ఎంకరేజ్ చేసే శీర్షికలు, ఆడవారికి నచ్చే ఐటమ్స్ అన్నీ కవర్ అయితే సండే మరింత జనరంజకంగా ఉంటుంది. అన్నీ కలర్ పేజీలలో ఉండేలా చూడండి.




### వింతలు విశేషాలు

ఈ వారం వింతలు విశేషాలు ఎంతగానో బాగున్నాయి.వాస్తు సమాధానాలు సంతృప్తికరంగా ఉంటున్నాయి. న్యూమరాలజీ ద్వారా సమస్యలను పరిష్కరించుకుంటున్నాము. చక్కని శీర్షికను ఇలాగే కొనసాగించండి. పిల్లల పేజీలు పెంచితే బాగుంటుంది. ఎక్కువగా పజిల్స్ ఇస్తే మరింత బాగుంటుంది.

–వెంకట్, గొల్లపూడి

## 'కూని'రాగాలు

గడిచిపోయేది కాలం మాత్రమే..!
పదిలమయ్యేవి బాసలు మాత్రమే..!!

ధైర్యం నీకు నిజమైన మిత్రుడు..!
వైరం నీకు కనిపించని శత్రువు..!!

స్మృతిలో గతం తారసపడుతుంది..!
గతం మనిషిని వెంటాడుతుంటుంది..!!

ప్రయత్నం పోరాటంలో ఓ భాగం..!
పోరాటం జీవితంతో అనుసంధానం..!!

లాభన ష్టాలు బేరీజు అన్నిటికీ సరిపోవు..!
కష్టనష్టాలు జీవితకాలం కాపురముండవు..!!

- కూనిరెడ్డి శ్రీనివాస్

### జర్మనీ

టర్కీ వాళ్ళని టర్క్స్ అని పిలుస్తారు.
మరి జర్మనీ వాళ్ళనేమో.. పాఠం చెబుతోంది టీచర్.
నాకు తెలుసు టీచర్ అన్నాడు బంటీ
ఏమంటారు?... జెర్మ్స్
జవాబిచ్చాడు బంటీ

### న్యూటన్ – బెల్టు


న్యూటన్ తల మీద ఆపిల్ పడి ఆయన
భూమ్యాకర్షణ శక్తిని కనుక్కోవడం వల్ల మనం
బతికిపోయాం కదమ్మా
స్కూల్లో పాఠం విని వచ్చాక తల్లితో అన్నాడు బంటీ.
అదెలాగరా... అడిగింది తల్లి.
నాన్నది బెల్టుల బిజినెస్ కదా. మరి
భూమ్యాకర్షణ లేకపోతే వాటినెవరు కొంటారు
మమ్మీ..!

### బనానా బాధ

ఆపిల్: (ఏడుస్తుంటుంది)
బనానా: ఎందుకు ఏడుస్తున్నావు?
ఆపిల్:అందరూ నన్ను కొరుక్కొని
తినేస్తున్నారు
బనానా:నువ్వు నాకన్నా నయం.
అందరూ నా తోలు తీసేసి మరీ తినేస్తారు.

ఫన్‌చ్







నారు



ఆరేళ్ల చిన్నారులనుంచి అరవై ఏళ్ల వృద్ధుల దాకా చూసి మెచ్చుకోకుండా ఉండలేరు సూపర్ మ్యాన్‌ను చూస్తే...యావత్ ప్రపంచాన్ని తన సాహసకృత్యాలతో ఆకట్టుకున్న ధీరుడు సూపర్‌మ్యాన్. ఆ అద్భుతాలకు హాలీవుడ్ వేదిక అయింది. కలెక్షన్లతో ప్రేక్షకులు అన్ని ఖండాలలో పట్టం కట్టారు. విశ్వ ప్రేక్షకులను ఎంతో థ్రిల్‌కు గురిచేసి బాక్సాఫీస్‌లోనూ తానే సూపర్ మ్యాన్ అంటున్న సూపర్ మ్యాన్ గురించి ఈ వారం తెలుసుకుందామా...






# అద్భుత శక్తుల సూపర్‌మ్యాన్

1978లో తొలి 'సూపర్ మ్యాన్' సినిమాను రూపొందించారు. ఈ సిరీస్‌లో భాగంగా ఇప్పటి వరకు 6 సినిమాలొచ్చాయి. సిరీస్‌లో ఏడవ చిత్రంగా 'బ్యాట్‌మ్యాన్ వర్సెస్ సూపర్ మ్యాన్' చిత్రం విడుదలయింది. 'సూపర్ మ్యాన్' సిరీస్‌లోని ఆరు చిత్రాలు సుమారుగా 1.67 బిలియన్ డాలర్ల కలెక్షన్లను రాబట్టడం విశేషం.

'స్పైడర్ మ్యాన్' లాగానే 'సూపర్ మ్యాన్' కూడా 'సూపర్ హీరో' కామిక్ బుక్ నుంచి పుట్టిందే. డిసి కామిక్స్ పబ్లికేషన్స్ బుక్స్ ఆధారంగా ఈ చిత్రాలకు రూపకల్పన చేశారు. దీనిలో భాగంగా మొదట 1941లో ఓ చిన్న యానిమేషన్ కార్టూన్ వచ్చింది. ఆ తర్వాత 1948, 50లో రెండు టీవీ సీరియల్స్‌గా రూపొంది బుల్లి తెర ప్రేక్షకుల్ని విశేషంగా అలరించాయి.

**జానపదాలను తలదన్నే కథ:**

క్రిప్టాన్ గ్రహం (కల్పిత)లో సైంటిస్టులు చిన్న పిల్లాడిని సూపర్‌నోవాగా మార్చేందుకు ప్రయోగాలు చేస్తుంటారు. ఈ క్రమంలో సూర్యుడి ప్రభావంతోపాటు అణు శక్తి ప్రభావం వల్ల ఆ గ్రహం మొత్తం విస్ఫోటనం చెందుతుంది. దీంతో ఆ పిల్లాడు ఆకాశంలో తిరుగుతూ కొన్నాళ్ళ తర్వాత భూమిపై ఓ వ్యవసాయ భూమిలో పడిపోతాడు. ఇది గమించిన ఓ జంట అతన్ని తీసుకెళ్ళి పెంచుతారు. వాళ్ళ దగ్గర పెరుగుతున్న తరుణంలో అతనిలోని మానవాతీత శక్తులు ఒక్కొక్కటిగా బయటపడుతుంటాయి. కొన్ని రోజుల్లోనే తనొక సూపర్ హీరో అని తెలుసుకుంటాడు. ఎన్నో శక్తులున్న ఆ కుర్రాడు పెద్దయ్యాక దుష్టుల నుంచి ప్రజలను కాపాడుతుంటాడనేది ఈ బ్రిటీష్ సూపర్ మ్యాన్ సినిమాల నేపథ్యం. తొలుత 1978లో 'సూపర్‌మ్యాన్' చిత్రం వచ్చింది. డిసి కామిక్స్ పాత్రల ఆధారంగా దర్శకుడు రిచర్డ్‌డోనర్ ఈ చిత్రాన్ని రూపొందించారు. క్రిప్టాన్ గ్రహం నుంచి భూమిపై పడ్డ సూపర్ మ్యాన్ క్రమ క్రమంగా ఎదుగుతూ దుష్టులు చేస్తున్న విధ్వంసాన్ని అడ్డుకోవడమనే ఇతివృత్తంతో ఈ చిత్రం తెరకెక్కింది. గ్రహాంతర వాసుల మధ్య, ఆకాశంలో జరిగే యుద్ధాలు, దుష్టులతో సూపర్ మ్యాన్ చేసే పోరాట సన్నివేశాలు ప్రేక్షకులను మంత్రముగ్ధుల్ని చేస్తాయి. సూపర్ మ్యాన్ పాత్రలో క్రిస్టోఫర్ రీవ్ నటించారు. ఓ వైపు సాధారణ క్లర్క్‌గా, మరో వైపు అసాధారణ సూపర్ మ్యాన్‌గా రెండు భిన్న పాత్రల్లో క్రిస్టోఫర్ నటన ప్రేక్షకుల్ని విశేషంగా ఆకట్టుకుంటుంది. ఈ చిత్రం 300 మిలియన్ డాలర్లకు పైగా కలెక్షన్లను రాబట్టి విమర్శకుల ప్రశంసల్ని సైతం పొందింది.

**సూపర్‌మ్యాన్ 2:**

తన ప్రియురాలిని కాపాడుకోవడానికి సూపర్ మ్యాన్ చేసే పోరాటమే ఈ చిత్రం. ఈ ఇందులో సూపర్ మ్యాన్ పాత్రలో క్రిస్టోఫర్ రీవ్, అతని ప్రియురాలి పాత్రలో మార్గోట్ కిడ్డర్ నటించారు. 1980లో విడుదలైన ఈ చిత్రం 190 మిలియన్ డాలర్లకుపైగా కలెక్షన్లలను కలెక్ట్ చేసింది.

**సూపర్ మ్యాన్ 3:** కంప్యూటర్ గురించి విస్తృత అవగాహన ఉన్న ఓ సంపన్నుడు గన్ అనే వ్యక్తి ద్వారా కంప్యూటర్స్‌లో కొత్త తరహా ప్రయోగాలు చేస్తుంటాడు. ఈ ప్రయోగాలతో ప్రపంచం మొత్తాన్ని గుప్పిట్లో పెట్టుకోవాలన్నది అతని లక్ష్యం. అతని బారి నుండి కంప్యూటర్ ఎక్స్‌పర్ట్‌ను సూపర్‌మ్యాన్ కాపాడ్డమనే ఇతివృత్తంతో దర్శకుడు రిచర్డ్ లెస్టర్ రూపొందించిన మరో సూపర్ హీరో చిత్రమిది. 1983లో విడుదలైన ఈ చిత్రంలో స్టీల్ బాడీ కల్గిన వ్యక్తిగా, సూపర్ మ్యాన్‌గా క్రిస్టోఫర్ రీవే నటన కనువిందు చేస్తుంది. విమర్శకుల ప్రశంసలందుకుంది.

**సూపర్ మ్యాన్ 4: ద క్వెస్ట్ ఫర్ పీస్:**

దుర్మార్గుడైన లెక్స్ లూథర్ తన స్వార్థం కోసం దుష్ట సోలార్ సూపర్ మ్యాన్(న్యూక్లియర్ మ్యాన్)ని సృష్టిస్తాడు. ఆ న్యూక్లియర్ మ్యాన్ ప్రపంచానంతా వినాశనం చేస్తుంటాడు. అతని ఎత్తులను సూపర్ మ్యాన్ ఎలా తిప్పికొట్టాడనేది ఈ చిత్రం ఇతివృత్తం. ఈ చిత్రానికి సిడ్నీ జె.ఫురే దర్శకత్వం వహించారు. 1987లో విడుదలైన ఈ చిత్రం క్రిటికల్‌గానూ, కమర్షియల్‌గానూ నెగటివ్ టాక్‌ను తెచ్చుకుంది.

**సూపర్ మ్యాన్ రిటర్న్స్:**

క్రిప్టాన్ గ్రహానికి వెళ్ళిపోయిన సూపర్ మ్యాన్ ఐదేళ్ళ విరామం తర్వాత తన ప్రియురాలి కోసం భూమిపైకి వస్తాడు. ప్రపంచాన్ని తన గుప్పిట్లో పెట్టుకోవాలని, అందుకు అడ్డుగా ఉన్న సూపర్ మ్యాన్‌ని చంపాలని ప్రతినాయకుడు లెక్స్ లూథర్ ప్లాన్ చేస్తాడు. ఆ ప్రయత్నాల్ని సూపర్ మ్యాన్ తిప్పి కొట్టి అనునిత్యం ప్రజలకు రక్షణగా ఉంటూ, తన ప్రేయసిని కలుసుకోవడమనే ఇతివృతంతో దర్శకుడు బ్రయాన్ సింగర్ ఈ అమెరికా సూపర్ హీరో చిత్రాన్ని రూపొందించారు. విజువల్ ట్రీట్‌గా నిలిచిన ఈ చిత్రం 391మిలియన్ డాలర్ల కలెక్షన్లను రాబట్టింది. 2006లో ప్రేక్షకుల ముందుకొచ్చిన ఈ చిత్రం పలు అవార్డులను సైతం దక్కించుకుంది.

**మ్యాన్ ఆఫ్ స్టీల్:** జాక్ స్నైడర్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ బ్రిటీష్ అమెరికా సూపర్ హీరో చిత్రం భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. 2013లో విడుదలై ఈ చిత్రం తొలుత మిశ్రమ స్పందనను పొందినప్పటికీ తర్వాతర్వాత విశేష్రపేక్షకాదరణతోపాటు 668 తమిలియన్ డాలర్ల కలెక్షన్లను రాబట్టి సత్తాచాటింది.

**బ్యాట్‌మ్యాన్ వర్సెస్ సూపర్ మ్యాన్:**

సూపర్ హీరో కామిక్స్ పుస్తకాల నుంచి పుట్టిన మరో పాత్ర 'బ్యాట్‌మ్యాన్'. 'స్పైడర్ మ్యాన్', 'సూపర్ మ్యాన్' లాగానే 'బ్యాట్ మ్యాన్' కూడా ప్రజల రక్షణ కోసం పనిచేస్తుంటాడు. భూమికి సూపర్ మ్యాన్ కావాలా?, బ్యాట్ మ్యాన్ కావాలా అనే చర్చ ప్రపంచ వ్యాప్తంగా జరుగుతోంది. ఈ క్రమంలో బ్యాట్‌మ్యాన్‌కి, సూపర్ మ్యాన్‌కి మధ్య పోటీ నెలకొంటుంది. ఇందులో బ్యాట్‌మ్యాన్‌గా బెన్ అఫ్లెక్, సూపర్‌మ్యాన్ పాత్రలో హెన్రీ కావిల్ నటించారు.













తనకి తాను యజమాని కాలేని మనిషి ఎన్నటికీ స్వతంత్రుడు కాలేడు - ఎపిక్టిలస్




విజయా సంస్థ నిర్మించిన చిత్రాలలో విజయవంతమైన చిత్రం గుండమ్మ కథ. ఇది అగ్రశ్రేణి నటులతో నిర్మించిన మల్టీ స్టారర్, కాని గుండమ్మ కథ అని సూర్యకాంతం పాత్ర పేరుమీద సినిమా పేరు పెట్టడమే గొప్ప వైవిధ్యం. హాస్యం, సంగీతం ఈ చిత్రానికి అద్భుత విజయాన్ని సమకూర్చాయి. గుండమ్మ (సూర్యకాంతం) భర్త చనిపోయిన ఇల్లాలు, ఆమెకు గయ్యాళిగా ఊళ్ళో పేరుంటుంది. ఆమె స్వంత కూతురు సరోజ(జమున), సవతి కూతురు జమున(సావిత్రి). ఇంటెడు చాకిరీ సవతి కూతురు మీద పడుతుంది. స్వంత కూతురు సరోజ మాత్రం ఏ పనిపాటలూ రాకుండా పెంకిగా తయారవుతుంది. సరోజకు గుండమ్మ పెళ్ళిచేయాలని భావించినప్పుడల్లా ఆమె తమ్ముడు గంటయ్య(రమణారెడ్డి) ఆమె గయ్యాళి అనీ, ఆమె కూతురు బద్ధకస్తురాలనీ చెప్పి, చూపించి పెళ్ళి చెడగొడతూంటాడు. ఎలాగైనా హత్యచేసి జైల్లో ఉన్న తన కొడుకు (రాజనాల)కి విడుదలయ్యాకా అతనికి ఇచ్చి చేయాలని, అలా చేయాలంటే గుండమ్మ ప్రయత్నాలన్నీ వ్యర్థం కావాలని అతని పథకం.

ఇచ్చిచేసి ఇద్దరినీ ఇంట్లో శాశ్వతంగా పనివాళ్ళను చేసుకోవాలని ఆలోచన. ఇక రెండవ కూతురు పెంకెతనం, బద్ధకం ఉన్నా అవన్నీ తల్లి కానీ రాజా దుర్వ్యసనాలకు బానిస అని, దొంగతనాలు చేస్తూంటాడని, అతను చెప్పినట్టు ఆస్తిపరుడూ కాడని కొత్త నాటకం మొదలుపెడతారు. దాంతో గుండమ్మ ఈ వేదన భరించలేకపోతుంది. ఇంతలో రాజా తప్పతాగి అల్లరిచేస్తూంటే అదుపుచేయబోగా సరోజ, గుండమ్మ తిట్టారని కోపగించినట్టు వంకపెట్టి అంజి భార్యను తీసుకుని నగలు, డబ్బు లాక్కుని గుండమ్మకే ఇస్తుంది. ఇంతలో ఆమెకు మద్దతుగా ఉన్న రౌడీ రాగా అంజి అతనితో ఫైట్ చేసి ఓడిస్తాడు. మొత్తానికి వారిద్దరూ గుండమ్మ ఇంట్లో సమస్యగా తయారైన గంటయ్య కొడుకుని, దుర్గమ్మనీ తరిమేస్తారు. మరోవైపు కష్టం విలువ తెలిసిన మనిషిగా, అభిమానవతిగా తయారైన సరోజను ఆమె భర్త గారెలు

# ప్రేక్షకుల గుండెల్లో నిలిచిపోయే గుండమ్మ కథ

పెళ్ళిళ్ళ పేరయ్య ద్వారా ఒక జమీందారు రామభద్రయ్య (ఎస్.వి.రంగారావు) ఇద్దరు కొడుకులకు, గుండమ్మ ఇద్దరు కూతుళ్ళను ఇచ్చి పెళ్ళిచేయవచ్చునన్న సంబంధం వస్తుంది. రామభద్రయ్య ఆ ఊరు, తండ్రి పేరు వినగానే ఆయన చనిపోయిన తన స్నేహితుడేనని చెప్తాడు. దాంతో రామభద్రయ్య పెళ్ళి సంబంధం కుదుర్చు కోవడానికి వచ్చి అ యింటి పరిస్థితి అర్దం చేసుకొంటాడు. పెద్దకుమార్తె అన్ని విధాలా మంచి గృహిణి అయ్యేదే అయినా ఆమెకు మంచి సంబంధం చేయడం గుండమ్మకు ఇష్టం లేదు, ఏదోక అనాథ, పని వాడు లాంటి బాపతు వ్యక్తికి



పెంపకం లోపం వల్ల వచ్చినవేనని పిల్ల మాత్రం మంచిదేనని రామభద్రయ్య నమ్మకం. కానీ ఆమెను కూడా ఎవరైనా ఇల్లరికం వచ్చేవారికి ఇచ్చి చేయాలని ఆశిస్తూంటుంది గుండమ్మ. ఇలా ఇద్దరూ తన కొడుకులకు సరిపోయే పెళ్ళికూతుళ్ళే అయినా గుండమ్మ, ఆమె దగ్గర చేరిన గంటయ్య ఈ పెళ్ళిళ్ళు పడనివ్వరన్న ఆలోచనతో తన కొడుకులు ఆంజనేయ ప్రసాద్ (ఎన్.టి.రామారావు), రాజా (అక్కినేని నాగేశ్వరరావు)లను పిలిచి పరిస్థితులు వివరిస్తాడు. వారి పథకం ప్రకారం పెద్దకొడుకు ఆంజనేయప్రసాద్ అంజిగా గంటయ్య ద్వారా గుండమ్మ ఇంట్లో పనివాడిగా చేరతాడు. పొగరున్నా మాంచి పనిమంతుడుగా గుండమ్మను ఆకట్టుకుంటాడు, గంటయ్యని దెబ్బకుదెబ్బ మాటకు మాటతో అదుపుచేస్తూంటాడు. మరోవైపు గుండమ్మ సవతి కూతురు లక్ష్మిని సాటి పనివాడిగా, మంచి మనసున్నవాడిగా ఆకర్షిస్తాడు. గుండమ్మకు ఓ కూతురుతో పాటుగా కొడుకు(హరనాథ్) కూడా ఉంటాడు. అతనూ, ఓ అమ్మాయి(ఎల్.విజయలక్ష్మి)తో ప్రేమించుకుంటూంటారు. ఆమెకు అన్నయ్యగా రామభద్రయ్య రెండో కొడుకు రాజా ప్రవేశించి, గుండమ్మ స్వంతకుమార్తె సరోజను ఆకట్టుకుంటాడు. సరోజ మంకుపట్టు పట్టడంతో రాజా వివరాలు తెలుసుకుని అతను ఆస్తిపరుడేనని అంజి చెప్పగా గుండమ్మ పెళ్ళికి అంగీకరిస్తుంది. కానీ ఆమెకన్నా పెద్దదైన గుండమ్మ లక్ష్మి పెళ్ళి సంగతి ఏం చేయాలన్న ఆలోచన వస్తుంది. అదే సమయానికి అంజి తనకు పెళ్ళిచేయకపోతే పనిచేయనని మొండికేస్తాడు. గుండమ్మ లక్ష్మి పెళ్ళి విష యంలో సతమతం కావడం అదనుగా తీసుకుని, నీకు ఇప్పుడు రెండు సమస్యలు, ఒకటి నా పెళ్ళి, మరోటి బుల్లెమ్మ పెళ్ళి. నాకో పెళ్ళికూతుర్ని తెచ్చి, బుల్లెమ్మకో పెళ్ళికొడుకుని తెచ్చి–తంటాలు ఏం పడతావు కానీ మా ఇద్దరికీ పెళ్ళి చేసెయ్ అని సలహాఇవ్వడంతో పనిచేస్తూండే అనాథ అన్న తనకు కావాల్సిన లక్షణాలు అంజిలో దొరకడంతో అంజికి తన సవతి కూతురిని ఇచ్చి పెళ్ళిచేసేస్తుంది. అలానే తన స్వంత కూతురిని రాజాకు ఇచ్చి చేస్తుంది.

వెళ్ళిపోతాడు. రాజా కూడా అలిగినట్టు నటించి తన భార్య సరోజను తీసుకుని ఇంటి నుంచి వెళ్ళిపోతాడు. అంజి సమస్య తీరిపోవడంతో నేరుగా తన బంగ్లాకే తీసుకుపోయి తానెవరో చెప్పేస్తాడు. కానీ భార్య బద్ధకస్తురాలు కావడంతో ఆమెని సరిజేసుకునేందుకు రాజా మాత్రం తమ తోటలోనే ఓ పనివాడిగా తోటలోని ఇంట్లో ఉంటాడు. ఆమెకు కాయకష్టం చేసుకుని జీవించడంలోని తృప్తి, తన చేత్తో వండిపెట్టడంలోని ఆనందం అనుభవంలోకి తీసుకువస్తాడు. వెన్నెల్లో భర్తతో కలసి తోటలో కష్టపడి అలసిపోవడాన్ని కూడా ఆమె ఇష్టపడడం ప్రారంభిస్తుంది. ఆమెకు ఆర్థిక కష్టాలను, వాటిని కూడా సర్దుకుని ఉన్నంతలో తృప్తిగా జీవించడాన్ని కూడా అలవాటు చేస్తూంటాడు. మరోవైపు గుండమ్మ కొడుకు తాను ఇష్టపడ్డ అమ్మాయిని గుండమ్మ ఇష్టానికి విలువనివ్వకుండా ప్రేమించి పెళ్ళిచేసుకుంటాడు. గుండమ్మ కోడలి కుటుంబసభ్యులు అంతటి గయ్యాళికి కోడలుగా వెళ్తోంది ఎలా నెట్టుకువస్తుందోనని బాధపడుతుంటే వారి దూరపుబంధువు, కొత్త పెళ్ళికూతురికి అత్త వరస అయ్యే దుర్గమ్మ (ఛాయాదేవి) తాను వెళ్ళి గుండమ్మ అంతు తేలుస్తానంటుంది. దుర్గమ్మ వచ్చి గుండమ్మ ఇల్లు దోచేస్తూ, గుండమ్మ మీదే దొంగతనం నేరం వేసి ఆమె కొడుకు, కోడలు ముందు దొంగని చేస్తుంది. గంటయ్య కొడుకు జైలు నుంచి విడుదలై వచ్చి దుర్గమ్మ దొంగసొమ్ములో వాటా కోసం, గుండమ్మపైన ఆమె ఇంట్లోనే రౌడీయిజం చేస్తాడు. ఇంతలో లక్ష్మి భర్త అంజితో వచ్చి, తాము నిజానికి శ్రీమంతులమని చెప్పడంతో గుండమ్మ సంతోషిస్తుంది. ఇప్పుడు స్వంత ఇంట్లోనే అనాథలా బ్రతుకుతున్నాని చెప్పగా అంజి ఆమె సమస్య తీరుస్తానంటాడు. అతని భార్య దుర్గమ్మతో తలపడి ఆమె నుంచి గుం డ వ ్మ

వండిపెట్టమని కోరి, అందుకు అవసరమైనంత జీతాన్ని యజమాని నుంచి తీసుకునేందుకు పంపుతాడు. యజమానిగా తనను ఒకసారి తన కొడుక్కి చూసుకోవడానికి వచ్చిన రామభద్రయ్యే ఉండడంతో ఇబ్బందిపడుతుంది, అతను డబ్బు ఇవ్వక తనను తన భర్తను అవమానిస్తు0శ్వాంటే తక్షణం అక్కడ ఉండనని బయలుదేరుతుంది. ఇంతలో తన అక్క, ఆమె భర్త అంజి అక్కడ కారులో కనిపించి జరిగినదంతా చెప్తారు.మఆ యజమాని రామభద్రయ్యే తమ మావయ్య అని తెలుస్తుంది. గుండమ్మ కూడా వారింటికి రావడం, అందరిలో ఇల్లరికానికి విరుగుడుగా అల్లుడరికాన్ని తీసుకువస్తానని అంజి చమత్కరించడంతో కథ ముగుస్తుంది.


నిర్మాణంలో వైవిధ్యం

చిత్ర నిర్మాణానికి విఠలాచార్య నిర్మాత, వాహినీ స్టూడియోస్ అధినేత బి.నాగిరెడ్డి సహకారం పొందారు. ఆ కృతజ్ఞతతో నాగిరెడ్డి అడగగానే సినిమా హక్కుల్ని విఠలాచార్య ఆయనకి ఇచ్చేశారు. మనె తుంబిద హెణ్ణు సినిమాలో గుండమ్మ అనే గయ్యాళికి, నోరుమెదపలేని భర్త ఉంటాడు. ఆమె తన సవతి కూతురుని ఓ పిచ్చివాడికి ఇచ్చి పెళ్ళిచేస్తుంది.



తెలుసుకోండి'లా'

# గృహహింస చట్టం పరిధులు



ప్ర: 2008 సంవత్సంలో పెద్దల సమక్షంలో మా బంధువైన ఒక వ్యక్తితో నా వివాహము జరిగినది. 6 నెలల తరువాత మా ఇద్దరిమధ్య కొంత భేదాభ్రిపాయం రావడంతో నన్ను మా పుట్టింటికి పంపించాడు. తరువాత అతను ఎక్కడో వేరే పెళ్లి చేసుకున్నాడని తెలిసింది. నాకు నా భర్త చేసిన మోసాన్ని వివరిస్తూ ఒక న్యాయవాది ద్వారా గృహహింస చట్టం క్రింద 2009లో వేసిన కేసులో ఇంతవరకు నాకు ఎలాంటి మనోవర్తిగాని, ఉండడానికి నివాసము గాని లభించలేదు. దీనితో నేను కృంగిపోయి ప్రతివారిని సలహ అడుగుతున్నాను. ఇప్పటివరకు నలుగురు న్యాయవాదులను సంప్రదించాను. ప్రతీచోటా అందరికీ అడిగినంత డబ్బులు ఇచ్చుకుంటూ వస్తున్నాను. ఇదేమిటి అని అడుగగా నీయొక్క ఈ.గ.ఇ లో నివాసము అడుగలేదు అని కొంత, తాత్కాలిక మనోవర్తి అడగలేదు అని, నీకు ఏమి రావు అని కొంత... ఇలా రకరకాలుగా చెప్పుచున్నారు. అయితే మా అత్తమామల సొంత ఇల్లు ఉంది. ఆ ఇంట్లో నివాసం ఉండడానికి నేను ఎలాంటి చర్య తీసుకోవచ్చు? ఈ విషయంలో నా పరిధులేమిటి? వివరించండి.

–నళిని, రాజమండ్రి

జ: మీ పెళ్ళి పెద్దల ద్వారా జరిగినదా లేదా ప్రేమపెళ్ళి చేసుకున్నారా అన్నది ముఖ్యం కాదు. పెళ్ళి జరిగినదా లేదా అనేదే ముఖ్యం. దీనికి గల అధారాలు, సాక్ష్యాలు ఉన్నాయా? లేవా? అన్నది మాత్రమే ముఖ్యం. గృహహింస చట్టం రాకముందే విడిపోనప్పటికీ ఈ చట్టం కింద భరణం పొందే అధికారం ఉందని కోర్టు పేర్కొంది. ఢిల్లీకి చెందిన ఒక జంటకు సంబంధించిన వైవాహిక కేసును పరిష్కరిస్తు జస్టిస్ అల్తావాస్ కబీర్, జస్టిస్ జె.చలమేశ్వర్‌లతో కూడిన ధర్మాసనం ఈ మేరకు రూలింగ్ ఇచ్చింది. అదే విధముగా భర్త నుంచి విడిపోయిన భార్యకు భర్త ఇంట్లో ఉండే హక్కు ఉందని

**ఢిల్లీకి చెందిన ఒక జంటకు సంబంధించిన వైవాహిక కేసును పరిష్కరిస్తు జస్టిస్ అల్తావాస్ కబీర్, జస్టిస్ జె.చలమేశ్వర్‌లతో కూడిన ధర్మాసనం ఈ మేరకు రూలింగ్ ఇచ్చింది. అదే విధముగా భర్త నుంచి విడిపోయిన భార్యకు భర్త ఇంట్లో ఉండే హక్కు ఉందని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.**

సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. అదే విధముగా భార్యకు దీని కింద రక్షణ లభిస్తుంది. ఈ మేరకు డిల్లీ హైకోర్టు వాదన సబబే అని పేర్కొంది.

అదే విధముగా భార్యకు తన నివాసంలోని గణనీయ భాగాన్ని కేటాయించల్సిన బాధ్యత భర్తపై ఉంటుందని వివరించింది. వి.డి. భానోత్ భార్య సవితా 2006 నవంబర్ 29న గృహహింస నిరోధక చట్టంలోని సెక్షన్ 12 కింద మేజిస్ట్రేట్ ఎదుట ఒక పిటీషన్ దాఖాలు చేశారు. దీంతో భావో త్ నివాసంలోని మొద టి అంతస్తులో ఉం డేందుకు వీలు కల్పిం చాలని మేజిస్ట్రేట్ అదేశించారు. దాని ఆధారముగానైనా సరే పెండింగ్‌లో వున్న డి.వి.సి అనగా గృఎహహింస నిరోధక చట్టం గల కేసులో తాత్కాలికమైన పీటిషన్స్ మూడు. ఒకటి ఖ్బటజీర్ఖు్ఛ్ఝ్చ్భి. రెండవది పోలీసు రక్షణ. మూడవది మీ యొక్క అత్తమామల ఆస్తి అనగా ఇంట్లో ఉండటానికి వసతి అని మూడు పిటిషన్స్ వేసి న్యాయస్థానమునకు నమ్మదగు విధముగా చెప్పి కోర్టు ద్వారా ఆర్డర్స్ తీసుకొని వెళ్ళగలరు. అలాంటి అర్డర్స్ లేకుండా చట్ట విరుద్దమైన పనులు చేయరాదు. కావున మీరు నేను చెప్పినట్టు 3 పిటిషన్స్ ద్వారా అర్డర్స్ తీసుకొని నచో మీ భర్త ఎక్కడ వున్నా, తప్పక న్యాయము జరుగును. అదేవిధముగా మీ భర్త రెండవ పెళ్ళి చేసుకొనినట్లు అధారాలు ఉంటే మాత్రమే కేసు పెట్టగలరు. అధారాలు లేకుండా కేసు పెట్టవద్దు.



**ప్ర: 2006లో ఒక వ్యక్తి తో వివాహేతర సంబంధం ద్వారా ఒక బాబుకు తల్లినయినాను. అతను నన్ను పెండ్లి చేసుకుంటానని చెప్పి మోసం చేసినాడు. అతనికి అంతకు ముందు హైదరాబాద్‌లోని ఒక అమ్మాయితో పెద్దల సమక్షములో పెండ్లి అయినట్లు, అతనికి ముగ్గురు కొడుకులు కూడా ఉన్నారని తెలసినది. నేను మోసపోయానని గమనించిన వెంటనే... మా దగ్గరలోని పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసినాను. కానీ, ప్రయోజనం లేకపోయినది. దీనికి కారణం అతనికి డబ్బు, రాజకీయం అండగా ఉన్నాయి. ప్రస్తుతం నా పిల్లవాన్ని పోషించడం చాలా కష్టంగా ఉన్నది. ఇక్కడ పెద్దలు కూడా నాకు ఎలాంటి న్యాయం చేయడం లేదు, అదేమి అనగా నీవు వివాహేతర సంబంధం ద్వారా పిల్లవాన్ని కనడం నేరం. అతనికి ముందుగా పెళ్ళి అయినట్లు విచారణ చేయకుండా ఎలా ఈ పని చేసినావు అని నన్నే తిట్టుచున్నారు. దీనికి న్యాయ పరిష్కారం చెప్పగలరు.**


**– రేవతి, నల్లగొండ జిల్లా**

**జ:** ఇలా చాలామంది మోసపోవడం తరువాత బాధపడడం, అనేక రకములుగా జరుగుచున్నవి. దీనికి కారణం అమ్మాయి తొందరప డటం, అదే విధంగా ఇలా మోసగాళ్ళకు బుద్ధి చెప్పలేకపోవడం. అలాగే మన చట్టాలు మన కు సహకరించకపోవడం. ఇలా అనేక రకములుగా అడవాళ్ళు మోసపోవడం జరుగుచున్న ది. అయిన మీరు అధైర్యపడకుండా ధైర్యంగా మీదగ్గరలోని జిల్లా శిశు సంక్షేమ శాఖ ఏజెన్సీ ద్వారాగాని లేక నేరుగా మీ దగ్గరలో కోర్టులో ని ఉచిత న్యాయసేవా కేంద్రములో గాని సం ప్రదించి మోసపూరితమైన కేసు (క్రిమినల్) పెట్టుచూ సెక్షన్ 125 క్రిమినల్ ప్రొసీడింగ్ రూల్స్‌లోని సబ్‌సెక్షన్ (బి) క్రింద వివాహమై నా, కాకున్నా... స్వయం పోషణ చేసుకోలేని, మైన రుగా ఉన్న తన సక్రమ లేక అక్రమ బిడ్డకు, అక్రమ సంబంధ మైన... అనగా తల్లికి బిడ్డకు నెల పోషణ, రక్షణ, నివాసం కోసం భరణ పోషణ అనగా నెలసరి రేటు చొప్పున మెజి స్ట్రేటు ఉత్తరువు నీయవచ్చు.

# ఉపనయనం

**అన్నప్రాశనం** విదియ, తదియ, పంచమి, సప్తమి, దశమి, త్రయోదశి తిథులు అన్నప్రాశనానికి మంచివి. సోమ, బుధ, గురు, శుక్రవారాలు ప్రశస్తాలు. వృషభ, మిథున, కర్కాటక, కన్య, ధనస్సు, మీనం శుభప్రదాలు. అయితే దశమంలో ఏ గ్రహం ఉండకూడదు. 1,3,4,5,7,9,10 స్థానాల్లో శుభగ్రహాలు ఉండాలి. 3,6,11 స్థానాల్లో పాప గ్రహాలు ఉండాలి. 1,6,8 స్థానాల్లో చంద్రుడు ఉండరాదు. మంచి ముహూర్తంలో చేసే అన్నప్రాశన వలన శిశువుకు ఆయుర్వృద్ధి కలుగుతుందని పండితుల భావన.

**కర్ణవేధ** కర్ణవేధ అనగా చెవులు కుట్టించడం. శిశువు జన్మించిన 10వ రోజు, 12వ రోజు లేదా 16వ రోజు గానీ కర్ణవేధ చేయాలని, అలావీలు కాని పక్షంలో ఆరవ మాసం లేదా ఏడవ మాసంలో చేయాలి. అప్పుడు కూడా వీలు కాకపోతే బేసి సం.రాల్లో చెవులు కుట్టించవచ్చు. ఉపనయన సమయంలో చెవులు కుట్టించి, పోగులు ధరింపచేయడం ఆచారంగా వస్తోంది.



చెవులు కుట్టించడానికి విదియ, తదియ, పంచమి, సప్తమి, దశమి, త్రయోదశి తిథులు, సోమ, బుధ, గురు, శుక్ర వారాలు; అశ్వని, మృగశిర, పునర్వసు, పుష్యమి, ఉత్తర, హస్త, చిత్త, అనూరాధ, ఉత్తరాషాడ, శ్రవణం, ధనిష్ట, ఉత్తరా భాద్ర, రేవతి నక్షత్రాలు; వృషభ, మిథున, కర్కాటక, కన్య, ధనస్సు, మీనం స్థానాల్లో మంచివి. అష్టమ శుద్ధి చూడాలి. లగ్నంలో శుభగ్రహాలు ఉండాలి. కేంద్ర, త్రికోణ స్థానాల్లో శుభగ్రహాలు, 3,6,11 స్థానాల్లో పాపగ్రహాలు లగ్నంలో గురువు కనుక ఉన్నట్లయితే కర్ణవేధ క్షేమకరమని ముహూర్త చింతామణి అభిప్రాయం. చైత్యం, పుష్యమి, జన్మమాసం, ఆషాడ మాసం కూడా పనికి రావని ముహూర్త చింతామణి చెబుతోంది. అశ్వని, అనూరాధ, శ్రవణం కర్ణవేధకు పనికి రావని కొంతమంది పండితుల అభిప్రాయం. ఆర్ధ్ర కూడా పనికి వస్తుందని కొందరి అభిమతం. కర్ణవేధ, ఆయుర్వృద్ధి, ఆరోగ్యవృద్ధి, శ్రీ వృద్ధి కలుగుతుంది. మరికొన్ని విశేషాల కోసం నిర్ణయ సింధువు చూడవచ్చు.

**అక్షరారంభం** అక్షర స్వీకారం, అక్షరారంభం రెండూ ఒక్కటే. విద్యారంభం, అక్షరారంభం ఒకటే అని ధర్మసింధు చెబుతోంది. కాని ఇవి రెండూ వేర్వేరు అని మరికొందరి అభిమతం. ఐదవసం. నుంచి అక్షరాంభం చేయాలని ధర్మ సింధువు చెబుతోంది. కాని నేడు మూ డవ సం. నుంచే విద్యారంభం చేయడం వ్యాప్తిలోనికి వచ్చింది. ఇది మంచిది కాదని విద్యా వేత్తల అభిప్రాయం. అక్షరారంభం ఉత్తరాయణంలోనే చేయాలని ధర్మశాస్త్రం చెబుతోంది. కుంభ మాసం పనికిరాదు. శుక్లపక్షం శుభమని, కృష్ణ పక్షంలోని చివరి మూడు రోజులు విడిచి పెట్టాలని ధర్మశాస్త్రం తెలుపుతోంది.

విదియ, తదియ, పంచమి, సప్తమి, దశమి తిథులు సోమ, బుధ, గురు, శుక్రవారాలు, అశ్విని, పునర్వసు, పుష్యమి, హస్త, చిత్ర, స్వాతి, అనూరాధ, శ్రవణం, రేవతి నక్షత్రాలు; మేషం, కర్కాటకం, తుల, మకర లగ్నాలు అక్షరారంభానికి మంచివి. అష్టమ శుద్ధి చూడాలి. ఏకాదశి, ద్వాదశి, త్రయోదశి కూడా శ్రేష్టమే అని ధర్మసింధువు చెబుతోంది. మృగశిర, ఆర్ధ్ర, ధనిష్ట, శతభిష నక్షత్రాలు మంచివేనని కూడా తెలుపుతోంది.

**ఉపనయనం** ఉపనయనాన్ని బ్రహ్మణ బాలకులకు ఏడవ ఏటనే చేయాలని ఆపస్తంబ వచనం. ఏయే సం.రాల్లో ఉపనయనం చేస్తే, ఏమి లభిస్తుందో ఆపస్తంభ మహర్షి తెలిపాడుడ. ఐదేళ్ల వయస్సులో బ్రాహ్మణ బాలురకు ఉపనయనం చేస్తే, బ్రహ్మావర్చస్సు వస్తుందని, 16 ఏళ్ల వరకు బ్రహ్మణులకు ఉపనయనం చేయవచ్చని మనువు తెలిపాడు. క్షత్రియులకు 11 సం. ఉపనయన కాలమని, 22వ సం. వరకు చేయవచ్చని ధర్మశాస్త్రాలు చెబుతున్నాయి. 12 ఏళ్లకు లేదా 16 ఏళ్లకు గానీ వైశ్యులకు ఉపనయనం చేయవచ్చని వైశ్యులకు ఉపనయనం చేయవచ్చని ధర్మసింధువు తెలిపింది. 24 ఏళ్ల దాకా వైశ్యులకు ఉపనయనం చేయవచ్చని మనువు తెలిపాడు.

తండ్రి సంకల్పం చేసి, కుమారునకు ఉపనయనం చేయాలని సంప్రదాయం. ఉపనయనం తర్వాత కుమారుడు బ్రహ్మచర్యాశ్రమంలోకి చేరతాడు. అప్పుడు అతనికి వేదాధ్యయానికి అధికారం లభిస్తుంది. గాయత్రీ మంత్రోచ్ఛారణానికి కూడా అర్హత లభిస్తుంది. ఉపనయనం వల్ల ద్విజత్వం లభిస్తుంది.

బ్రాహ్మణులకు వసంత రుతువులోను, క్షత్రియులకు గ్రీష్మ రుతువు, వైశ్యులకు శరదృతువులోను ఉపనయనం చేయాలి. మాఘాది మాస పంచకం కూడా ఉపనయనానికి ఉపయోగపడతాయని శాస్త్రం చెబుతోంది.

ఉపనయనానికి బుధ, గురు, శుక్రవారాలు ఉత్తమ మైనవి. ఆది సోమవారాలు మధ్యమాలు. శని, మంగళ వారాలు పనికి రావు.

శుక్ల పక్షంలో పంచమీ, సప్తమీ తిథులు, కృష్ణ పక్షంలో విదియ, సప్తమీ తిథులు శ్రేష్టాలని కొందరి అభిప్రాయం. విదియ, తదియ, పంచమి, సప్తమి, దశమి తిథులు యోగ్యమైన తిథులని కొందరి అభిప్రాయం. శుక్లపక్షంలో ఏకాదశి, ద్వాదశి, కృష్ణ పక్షంలో మొదటి ఐదు తిథులు ఉపనయనానికి యోగ్యాలని ముహూర్త చింతామణి చెబుతోంది.

అశ్విని, రోహిణి, మృగశిర, పునర్వసు, పుష్యమి, ఆశ్రేష, ఉత్తర, హస్త, చిత్త, స్వాతి, అనూరాధ, మూల, అనూరాధ, ఉత్తరాషాడ, శ్రవణం, ధనిష్ట, శతభిషం, ఉత్తరాభాద్ర నక్షత్రాలు ఉపనయన యోగ్యాలు.

వీనిలో రోహిణి, పుష్యమి, ఆశ్రేష, మూల నక్షత్రాలను ముహూర్త చింతామణి అంగీకరించింది. వృషభ, మిథున, కర్కాటక, తుల, ధనస్సు, మీన లగ్నాలు శుభప్రదాలు. లగ్నానికి అష్టమశుద్ధి చూడాలి. కేంద్ర స్థానాల్లో పాపగ్రహాలు ఉండరాదు. అనధ్యాయ రోజులు పనికిరావు. మధ్యాహ్నం తర్వాత ఉపనయనం చేయరాదు. బ్రహ్మణులకు గురు, శుక్రబలం, క్షత్రియులకు రవి, కుజ బలం, వైశ్యులకు చంద్ర బలం చూచి ఉపనయనం చేయాలి. నేడు వివాహ సమయంలోనే ఉపనయనం చేయడం వైశ్యుల్లో బహుళంగా కనిపిస్తోంది.

సుసర్ల. బాబురావు
ఎం.ఎ (ఆస్ట్రోలజీ)



అంతా నిన్ను అవమానిస్తున్నప్పుడు, వినయంగా వుండడం మంచిది కాదు. కానీ అందరూ నిన్ను ప్రశంసిస్తూన్నప్పుడు వినయంగా వుండడం మాత్రం చాలా అరుదయిన విషయం. -సెయింట్ బెర్నార్డ్




# బాధ్యతలను మరిచి బ్రతకడం కూడా నేరమే




రాజ్యాంగానికి కట్టుబడి నడవడమే భారతీయపౌరునికి శిరసావధి. ఇందులో ఎవరికీ మినహాయింపు ఉండడానికి అవకాశం లేదు. సరదా కోసమో , సెన్సేషన్ కోసమో సోషల్ మీడియా లైక్స్ కోసమో ఎవరి పరిధి వారు మరచి మసలడం సరికాదు. ప్రత్యేకించి ప్రజల భావోద్వేగాలతో పరాచికాలు ఆడడమంటే ఆ తరహా మనుషుల మానసిక స్థితికి చికిత్స అవసరమనుకోవాలి. ఈతరం మనుషులకు సోషల్ మీడియాలో సంచ రించి రావడం పరిపాటైపోయింది కాదు దినచర్యలో ఒక భాగమైపోయింది. ఈ నేపథ్యంలో ప్రతీస్మార్ట్ ఫోన్‌దారు వాట్సప్, ట్విట్టర్, ఫేస్‌బుక్ లాంటి అనేక సోషల్ నెట్‌వర్క్‌లు కలిగిఉండడం కూడా ఇందుకు కారణం కావచ్చు. పొలిటికల్ మీటింగ్‌కు జనంముందు చేసే ఉపన్యాసాలజోరు తరహానే ఇక్కడ కూడా జరుగుతుంటుంది. ప్రతీ విషయాన్ని వివాదాల్లోకి నెట్టేసే నెటిజన్లు ఎక్కువ సంచరిస్తూ వుంటారు. ప్రచారం అధికంగా ఎక్కువచ్చేసరికి ఎవరికి వాళ్లు విజేతలైనట్టుగా ప్రకటించు కుంటున్నారు.




ఇదంతా అవసరమా అంటే చెప్పడం కష్టమే. ఎందుకంటే సాక్షాత్తు ప్రధాని మంత్రి మోడీయే ఈసోషల్ మీడియా అభిప్రాయసేకరణ చేస్తున్నారు. ప్రత్యక్షంగా నెటిజన్ల సమస్యలపై స్పందిస్తున్నారు. దీని వలనకూడా సోషల్ మీడియాపై ప్రజలకు ఆకర్షణ పెరిగిపోయింది. ఈనేప థ్యంలో సోషల్‌మీడియా ట్రాఫిక్




అమాంతం పెరిగిపోయి అదో రకపు వ్యసనంలా తయారయ్యిందనే చెప్పాలి. అన్ని వర్గాలవారు ఏదో ఒక సమయంలో నెట్‌లలో సందర్శించివెళుతూండటం పరిపాటిగా పెట్టుకున్నారు. ఇంతవరకూ ఎవరికీ అభ్యంతరం ఉండకపోవచ్చు కానీ సోషల్‌మీడియా వల్ల వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం కలగకుండా ప్రవర్తించాలి. ఒకరిపై ఒకరు వేరొకరి బలహీనతలను బహిర్గతం చేయడానికి ఇది వేదిక కాకుండా ఉండాలి. అవమానభారంతో చాలామంది సోషల్‌మీడియా సాక్షిగా బాధ పడటం ఇంకా ముందుకు పోయి ఆత్మబలిదానాలను చేసుకోవడం కూడా చూస్తున్నాం. నాగరికత ముసుగులో వేసున్న వెర్రివేషాల మూలంగా పోతున్న అమాయక ప్రాణాల విలువను గ్రహించాలి. సాంకేతకత ను సన్మార్గంలో ఉంచే ప్రయత్నాలలో భాగంగా సంబంధిత చట్టాలను కఠినతరం చేయడం అవసరమని ప్రభుత్వాలు భావించాలి. ఆ దిశలో ముందుకు పోయిన రోజున సోషల్‌మీడియా వల్ల యువతకు విజ్ఞానాన్ని వినోదాన్ని అందించడంలో పైచేయిగా ఉంటుంది.

కూనిరెడ్డి శ్రీనివాస్



కల్పనాచావ్లా 1962 మార్చి17న భారత దేశంలో హర్యానాలోని కర్నాల్ అనే ఊరులో ఒక పంజాబీ కుటుంబంలో పుట్టారు. 2003 ఫిబ్రవరి 1న అంతరిక్షంలో జరిగిన అమెరికన్ స్పేస్‌షటిల్ ప్రమాదంలో మరణించారు. తల్లిదండ్రులకు ఈమె చివరి సంతానం. సునీత, దీప, సంజయ్‌ల తర్వాత ఈమె జన్మించారు. ఇంట్లో అందరూ ముద్దుగా మోంటు అని పిలుచుకొనే కల్పనా చావ్లా కులీన కుటుంబంలో పుట్టలేదు. తండ్రి బనారసీలాల్ చావ్లా సాధారణ వ్యాపారి. కల్పనపై ఆయన ప్రభావం ఎక్కువ. పేదరికం నుంచే ఆయన పైకెదిగారు. పట్టుదల, అందుకు తగిన్న దీక్ష ఉంటే సాధించలేనిది ఏదీ లేదని నిరూపించిన వ్యక్తి ఆయన.

# అంతరిక్షరంగంలో ధృవతార కల్పనాచావ్లా

చిన్నగా టైర్ల వ్యాపా రాన్ని ప్రారంభించిన ఆయన తొలుత ఎన్నో కష్టనష్టాలకు గురయ్యారు. అయినా దాన్ని వదలకుండా అనుకున్నది సాధించేందుకు ముందుకు సాగిపోయారు. అప్పటి వరకూ టైర్ల తయారీకి విదేశీ యంత్రాన్ని ఉపయోగించే వారు. ఆ క్రమంలో ఆయన దేశీయంగానే ఆ యంత్రాన్ని రూపొందించారు. బనారసీలాల్ శ్రమ ఫలించింది. రాష్ట్రపతి నుంచీ అభినందనలు అందుకున్నారు. తర్వాత డబ్బుకోసం బనారసీ కుటుంబం ఇబ్బంది పడింది లేదు. ఆడపిల్లే అయినా జీవితంలో ఏదో సాధించాలన్న తపన కల్పనలో పాదు కోవడానికి తండ్రేకారణం. పరిస్థితులు ఎలాగున్నా కన్న కలల్ని నిజం చేసుకోవడమే అంతిమ లక్ష్యం అన్న మాటలు నా తండ్రి జీవితంలో నిజమ య్యాయి. ఫలితంగా అవే నాలోనూ జీర్ణించుకుకుపో యాయి. అందుకు నాన్నే కారణం. అంటూ తొలి అంతరిక్ష యానం తర్వాత ఇచ్చిన ఇంటర్వ్యూలో తన ఆలోచనలు ఏ విధంగా ప్రభావిత మయిందీ కల్పన వివరించారు.

**విద్యాభ్యాసం** కల్పనా చావ్లా ముందుగా, కర్నాల్‌లో ఉన్న టాగోర్ పబ్లిక్ స్కూల్లో చదువుకున్నారు. తోటి పిల్లలంతా కామిక్ పుస్తకాలు చదువుతూ బర్బీ బొమ్మల్లా అలంకరించుకునే వయసులో ఆమె తెల్లవారు జామునే లేచి సైకిల్ పై స్కూలు కెళ్ళేవారు. స్కూల్లో డ్రాయింగ్ క్లాసులో విమానం బొమ్మలు గీయటానికి ఇష్టపడేవారు. ఈమె సోదరుడు సంజయ్ చావ్లా కమర్షియల్ పైలట్ కావాలని కలలు కనే వాడు. తన గదిలో విమానాల బొమ్మలుంచేవాడు. అవి కల్పనలో స్ఫూర్తిని కలిగించాయి. కల్పన తన కలల్ని నిజం చేసుకోవటానికి ఈమె సోదరుడు సంజయ్ ప్రోత్సాహం ఎంతో ఉంది. ఇద్దరి కలలూ ఒకటే ఆకాశంలో ఎగరడం. కర్నాల్‌లోని టాగోర్ పాఠశాలలో ఈమె ప్రాథమిక విద్య సాగింది.

పంజాబ్ ఇంజరీరింగ్ కాలేజీలో ఏరోనాటికల్ ఇంజనీరింగ్ చేశారు. 1982లో ఈమె అమెరికా వెళ్లి అక్కడ ఏరోస్పేస్ ఇంజనీరింగ్‌లో మాస్టర్ అఫ్ సైన్సు డిగ్రీని, అర్లింగ్టన్‌లో ఉన్న టెక్సాస్ విశ్వవిద్యాలయం నుంచి 1984లో పొం దారు. 1986లో చావ్లా రెండవ మాస్టర్ అఫ్ సైన్సు డిగ్రీని మరియు ఏరోస్పేస్ ఇంజనీరింగ్ లో పిహెచ్‌డిని బౌల్డర్‌లో ఉన్న కోలోరాడో విశ్వవిద్యాలయం నుంచి పొందారు. అందమైన భవిష్యత్ కోసం కలలు కంటూ గాలిలో మేడలు కట్టకుండా జీవిత లక్ష్యాన్ని సాధించుకున్న మహిళ కల్పనా చావ్లా. చదువులో ఎప్పుడూ ముందు ఉండేది. ఈమెను ఎక్స్‌ట్రావెర్ట్‌గా ఉపాధ్యాయులు పేర్కొనేవారు. సహజంగా ఒక వ్యక్తి 20 నుండి 30 సంవత్సరాల మధ్య వయసులో కెరియర్‌ను ప్రారంభించినా, అప్పటి నుంచి ఓ 15 ఏళ్ళు కష్టపడితే గాని పేరు రాదు. కానీ కల్పన పిన్నవయసులోనే గొప్ప వ్యక్తిగా పేరు తెచ్చుకున్నారు. ఈమె నాసాలో ఉద్యో గానికి దరఖాస్తు చేసినవుడు ఈమెతో 2 వేల మంది పోటీ పడ్డారు. అయితే ఈమె మాత్రమే నాసా శాస్త్రవేత్తగా ఎంపి కయ్యారు. తల్లిదండ్రులు సంప్రదాయవాదులే అయినా కొత్తను ఎప్పుడూ ఆహ్వానించేవారని అంటారీమె. తన కెరియర్ ను వారెప్పుడూ అడ్డుకోలేదనని, తాను కోరుకున్న దానికి ఆమోదం తెలిపేవారని అన్నారు.

1986 సంవత్సరంలో, నాసా ఏమ్స్ పరిశోదనా కేంద్రంలో ఓవర్ సెట్ మెథడ్స్, ఇంక్.కి వైస్ ప్రెసిడెంట్‌గా ఉన్నారు, ఇక్కడ ఈమె వి/స్టోల్ మీద సిఎఫ్‌డి పరిశోధన చేసారు. చావ్లా విమానాలకు, గ్లైడర్లులకు, ఒకటి లేదా ఎక్కువ యంత్రాలు ఉండే విమానాలకు, వ్యాపార విమానాలకు శిక్షణ ఇచ్చే యోగ్యతాపత్రం కలిగి ఉన్నారు. ఆమె 1983 లో విమానయాన శిక్షకుడు మరియు విమాన చోదక శాస్త్ర రచయిత ఐన జీన్-పియర్ హారిసన్‌ను వివాహం చేసుకున్నారు, 1990లో యునైటెడ్ స్టేట్స్ దేశ పౌరురా లిగా అయ్యారు.

కెరియర్ ప్లాన్ (నాసాకి యిచ్చిన ఇంటర్వ్యూలో కల్పన) తాజాగా రోదసీకి వెళ్ళే ముందు నాసాకి ఇచ్చిన ఇంట ర్వ్యూలో ఈమె తన కెరియర్ ఎలా ప్లాన్ చేసుకున్నారో వివరించారు.

మేం ఉన్నత పాఠశాలలో చదువుకుంటున్నప్పుడు మేం కర్నాల్ అనే చిన్న ఊర్లో ఉండేవాళ్ళం. ఆ ఊర్లో ఫ్లయింగ్ క్లబ్ ఉండటం చాలా కలిసి వచ్చింది. నేనూ, మా సోదరుడూ సైకిల్ తొక్కుతూ ఊళ్ళో తిరుగుతుంటే ఆకాశంలో పుష్పక్ విమానాలు కన్పించేవి. ఇద్దరికీ వాటిల్లో ప్రయాణించాలని ఉండేది. ఒకసారి నాన్నను అడిగితే ఫ్లయింగ్ క్లబ్‌కు తీసుకువెళ్ళి ఆ విమానంలో ప్రయాణించే అవకాశం కల్పించారు. ఏరోనాటికల్ ఇంజనీరింగ్‌కు సంబంధించి ఇదే నా తొలి అనుభవం. ఎదిగే కొద్దీ జె. ఆర్.డి టాటా గురించి కూడా తెలిసింది. తొలిసారి మన దేశంలో విమానాలను నడిపింది ఈయనే. ఆనాడు టాటా నడిపిన విమానాన్ని కూడా చూశాను. విమానాన్ని చూసిన రోజుల్లో ఆయనేం చేసిందీ తెలుసుకోగానే నా ఆలోచనలు అలా అలా మబ్బుల్లో తేలిపోయాయి. హైస్కూలులో చదువుతున్నప్పుడు 'నీవు ఏం కావాలని అనుకుంటున్నావు' అని అడిగినవుడు 'ఏరోస్పేస్ ఇంజనీర్' అని ఠక్కున చెప్పేదాన్ని. అది నాకింకా గుర్తే. టెన్త్ క్లాసు తర్వాత ఇంటర్‌లో చేరాలంటె ఇంటర్‌లో ఏ గ్రూవు తీసు కోవాలన్నది ముందే నిర్ణయించుకోవాల్సి ఉండేది. నేను ఏరో స్పేస్ ఇంజనీర్‌ని కావాలని అనుకున్నందున లెక్కలు, ఫిజిక్స్, కెమిస్ట్రీ చదవాలని నిర్ణయించుకున్నాను. ఇంజనీ రింగ్ ముందే లెక్కలు, ఫిజిక్స్, కెమిస్ట్రీ, లెక్కల్లో ప్రావీణ్యం సంపాదించాల్సి ఉంటుంది. తర్వాత పంజాబ్ ఇంజనీరింగ్ కళాశాలలో ఏరోస్పేస్ ఇంజనీరింగ్‌లో సీటు వచ్చింది. అప్పట్లో నా లక్ష్యం ఏరోస్పేస్ ఇంజనీర్ కావడమే. వ్యోమగామి అవుతానని ఆ రోజుల్లో నేను ఊహించలేదు. ఎయిర్‌క్రాఫ్ట్ ఇంజనీర్ కావాలని కోరుకున్నాను. ఇంజనీ రింగ్ మొదటి సంవత్సరం కూడా క్లాసులో అడిగినప్పుడు 'ఫ్లైట్ ఇంజనీర్ ' అవుతాను అని చెప్పాను. అప్పట్లో ఫ్లైట్ ఇంజనీర్ అంటే ఏం చేస్తారో కూడా నాకు అవగాహన లేదు. నేను అనుకొన్న ఎయిర్ క్రాఫ్ట్ డిజినింగ్‌కూ, ఫ్లైట్ ఇంజనీర్‌కూ సంబంధం లేదు. వ్యోమగామిగా ఒక రకంగా చేస్తున్నది. ఫ్లైట్ ఇంజనీర్‌గానే కదా. ఇంజనీరింగ్ కాలేజీలో నాతో పాటే ఏడుగురే అమ్మాయిలం ఉండే వాళ్ళం. వాళ్ళల్లో ఏరోస్పేస్ ఇంజినీరింగ్ చేసింది నేనొక్క ర్తినే. ఏరోస్పేస్ ఇంజనీరింగ్ కావాలన్నప్పుడు మా ప్రిన్సి పాల్ వద్దన్నారు. చాలా కష్టమని, ఎలక్ట్రికల్‌గానీ, మెకానికల్‌గానీ తీసుకోమన్నారు. ఏరోస్పేస్ ఇంజనీరింగ్ ఇవ్వండి. లేదంటే ఇంటికి వెళ్ళిపోతానంటూ చెప్పాను. చివరికి ఇవ్వక తప్పిందికాదు. 'నీకు అందుబాటులో ఉన్నదీ లేదూ అని కాదు. ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకున్న తర్వాత ఆ వైపు మాత్రమే ప్రయాణించాలి ' అని మాత్రమే నేను యువతకు సూచించగలను

**ఊహా లోకంలో** స్నేహితులన్నా, కుటుంబ సభ్యులన్నా, చదువు చెప్పిన ఉపాధ్యాయులన్నా కల్పనకు ఎనలేని అభిమానం, ఎక్కడున్నా మనసుకు దగ్గరైన వారందరితోనూ భావాలను పంచుకునేవారు. కొత్త కొత్త లోకాలకు వెళుతున్నట్లు భావిస్తూ ఊహల లోకాల్లో విహరించేది తరచూ స్నేహితు లందరితో కలసి పార్కులకు వెళుతుండేది. అలా ఒకసారి పార్కుకు వెళ్ళిన కల్పనా 'మనం ఇక్కడ లేనట్లు ఊహించుకుందాం. ఇవుడు ఎక్కడో తెలియని దిగంతాల ఆవలికి వెళ్ళిపోయాం. అక్కడే ఎంతో ఆనందంగా ఉన్నాం' అంటూ తనతో పాటు స్నేహితులను కూడా ఊహా లోకాల్లోకి తీసుకుపోయేవారు. తర్వాత తర్వాత ఈమె వ్యోమగామిగా, అంతరిక్ష శాస్త్రవేత్తగా ఎదగడానికి పునాదిగా ఈ ఊహలే ఉపకరించాయి.





చావ్లా మరణం తర్వాత పంజాబ్ ఇంజనీరింగ్ కాలేజీ లోని ఆడపిల్లల హాస్టల్‌కు కల్పనా చావ్లా అని పేరు పెట్టారు. దానితోపాటు, ఏరోనాటికాల్ ఇంజనీరింగ్ డిపార్టు మెం టులో ఉత్తమ విద్యార్థికి ఇరవై ఐదు వేల రూపాయలు, ఒక పతకము, మరియు ఒక యోగ్యతాపత్రం ఇవ్వటం ఆరంభించారు. నాసా ఒక సూపర్ కంప్యూటర్‌ని కల్పనాకి అంకితమిచ్చింది. నాసా మార్స్ ఎక్స్‌ప్లోరేషన్ రోవేర్ సంస్థ కొలంబియా కొండలలోని ఏడు శిఖరాలకి కొలంబియా వ్యోమనౌక దుర్ఘటనలో మరణించిన ఏడు వ్యోమగాముల పేర్లు పెట్టారు, కల్పనా చావ్లా పేరును చావ్లా కొండ అని పెట్టారు. 2007లో నవలారచయిత పీటర్ డేవిడ్ తన నవల స్టార్ ట్రెక్‌లో ఒక వ్యోమనౌకకు చావ్లా అని పేరు పెట్టారు. హర్యానా ప్రభుత్వము, కురుక్షేత్రాలో ఒక నక్షత్రశాలను ఏర్పాటు చేసి దానికి కల్పనాచావ్లా నక్షత్ర శాలగా పేరు పెట్టారు. ఐఐటీ ఖరగ్పూర్ ఆమె గౌరవార్ధం కల్పనా చావ్లా స్పేస్ టెక్నాలజీ సెల్‌ను ఆరంభించారు.

ఇంటర్ పాసయిన తర్వాత కల్పనకు సమస్య ఎదురైంది. ఏరోనాటికల్ ఇంజనీరింగ్ కావాలన్న కోరికను తండ్రివద్ద బయటపెట్టారు. తండ్రి అంగీకరించలేదు. గౌరవప్రదమైన వైద్య వృత్తిని స్వీకరించాలని సూచించారు. ఏదైనా విషయాన్ని ఒకటికి రెండు సార్లు నమ్మకంగా చెబితే తండ్రి కాదనరన్నది కల్పన విశ్వాసం. ఈమె అనుకున్నట్లే జరిగింది. కల్పనే గెలిచారు. చండీగఢ్‌లోని పంజాబ్ ఇంజ రీరింగ్ కాలేజీలో బి.ఎస్.సి. (ఏరోనాటికల్ ఇంజ నీరింగ్) పూర్తి చేశారు. 1982లో డిగ్రీ చేతికొచ్చింది. ఆమెకింకా పై చదువులు చదవాలని ఉంది. అమెరికాకు వెళ్లాలన్న ఆకాంక్షను తండ్రివద్ద బయట పెట్టారు. తండ్రి వీల్లేదన్నారు. అందరిలాగే పెళ్ళి చేసుకుని స్థిరపడాలన్నది ఆయన కోరిక. ఈమె అంగీకరించలేదు. తుదకు తండ్రిని ఒప్పించి తనమాటే నెగ్గించుకున్నారు. మాస్టర్స్ డిగ్రీ చదివేందుకు అమెరికాలోని టెక్సాస్ యూని వర్సిటీలో వాలారు. 1984లో అది కూడా పూర్తయింది. కొలరాడో యూనివర్సిటీలో పిహెచ్‌డి చేసి నాలుగేళ్ళ తరువాత డాక్టరేట్ పొందారు. కాలిఫోర్నియాలోని ఓ కంపెనీ ఉపాధ్యక్షురాలిగా పనిచేశారు. పరిశోధనా శాస్త్రవేత్తగా అక్కడెంతో అనుభవం గడించారు. ఏరోడైన మిక్స్ ఉపయోగానికి సంబంధించి సమర్థమైన మెళకువలు నేర్చుకున్నారు. సిమ్యులేషన్, అనాలిసిస్ ఆఫ్ ఫ్లో ఫిజిక్స్ తదితర వైవిధ్యమున్న అంశాలను శోధించారు. ఇదంతా నేషనల్ ఏరోనాటిక్స్ అండ్ స్పేస్ అడ్మినిస్ట్రేషన్ (నాసా)కు దరఖాస్తు చేయక ముందే.

**నాసా శాస్త్రవేత్తగా ఎంపిక** 1994లో మొట్టమొదటి సారి కల్పనా చావ్లా పేరు ప్రపం చానికి తెలిసింది. ఎందుకంటే అప్పుడామెను నాసా వ్యోమగామిగా ఎంపిక చేసింది. నిజానికి కల్పనా చావ్లా నాసాకు దరఖాస్తు చేసేనాటికి ఆమెతో పాటు దాదాపు 2000 మందికి పైగా అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. అంతమందినీ పరిశీలించి... కేవలం 23 మందినే నాసా ఎంపిక చేసింది. 1995లో మిగతా 22 మందితో కలసి నాసాకు చెందిన వ్యోమగామి శిక్షణ కార్యక్రమాన్ని ఈమె పూర్తి చేసుకున్నారు. టెక్సాస్‌లోని హూస్టన్‌లో గల జాన్సన్ స్పేస్ సెంటర్‌లో తన శిక్షణ చాలా ఆనందంగా గడిచిందం టారీమె. తరువాత పైలట్‌గా వివిధ రకాల విమానాలు నడిపేందుకు అర్హత సాధించారు.

**అంతరిక్ష యానం**1997లో కల్పనా చావ్లా అంతరిక్ష యానం చేసిన మొదటి భారతీయ మహిళగా చరిత్ర సృష్టించారు. అప్పుడీమె 376 గంటల పాటు అంతరిక్షంలో గడిపారు. భూమి చుట్టూ 252 సార్లు పరిభ్రమించి 6.5 మిలియన్ మైళ్ళు అంతరిక్ష యానం చేశారు. 2003, జనవరి 16న రెండో సారి అంతరిక్షంలోకి వెళ్ళే ముందు కల్పనా చావ్లా విలేకరులతో మాట్లాడారు. భారతదేశంలో మొట్టమొదటి విమానాన్ని నడిపిన జె.ఆర్.డి.టాటాయే నాకు స్ఫూర్తి, అందుకనే ఏరోనాటిక్స్ ఇంజనీరింగ్‌ను కెరీర్‌గా తీసుకున్నా అని చెప్పారు. భారత మహిళలకు మీరిచ్చే సందేశమేమిటని అడిగితే, ఏదో ఒకటి చేయండి, కానీ దాన్ని మ2రు మనస్ఫూర్తిగా చేయాలనుకోవాలి. ఎందుకంటే ఏదైనా పనిని కేవలం ఒక లక్ష్యం కోసం చేయడం కాక, దానిలో లీనమై అనుభ వించాలి అనేవారు. అలా అనుభవించలేని వారు తమకు తాము వంచించుకున్నాట్లేయని చెప్పేవారు.

డాక్టర్ కల్పన 1988 లో నాసా అమెస్ రీసెర్చ్ సెంటర్‌లో చేరారు. విమాన యానానికి సంబంధించిన అనేకాంశాలపై పరిశోధనలు చేశారు. 1993లో కాలిఫోర్నియాలోని లాస్ అల్టోస్‌లో గల ఓవర్ సెట్ మెథడ్స్ ఇన్‌కార్పోరేటెడ్‌లో ఉపాధ్యక్షురాలు (రీసెర్చి సైంటిస్ట్)గా చేరారు. అక్కడి శాస్త్రవేత్తలతో కలిసి అంతరిక్షంలో శరీర కదలికలు, సమస్యలపై అనేక పరిశోధనలు చేశారు. ఏరోడైనమిక్స్ ఆప్టిమైసేషన్‌కు సంబంధించిఅనేక టెక్నిక్స్‌ను అభివృద్ధి పర్చారు. ప్రపంచవ్యాప్తంగా అనేక సెమినార్లలో పరిశో. దనా పత్రాలను సమర్పించారు.

వ్యోమగామిగా

వ్యోమగామిగా ఎంపికైన తర్వాత శిక్షణలో భాగంగా ఆమె ఎంతకష్టమైన పనినైనా దీక్షతో చేశారు. వ్యోమ గాములం దరూ కొండ ఎక్కుతున్నారు. వెంట తెచ్చుకున్న బరువూ మోయలేక ఒక్కొక్కరు వాటిని వదిలివేస్తూ ఉంటే ఆ వెనకే వస్తున్న కల్పన వాటిని మోసుకొచ్చేవారు. సహచర వ్యోమగాములు వారించిన తర్వాతే వాటిని వదిలి వేసేవారు. శారీరక శ్రమ విషయంలో పురుషుల కంటే తాను తక్కువ కాదని నిరూపించుకున్నారు. కల్పన ఒక శక్తిగా ఎదిగారు. కనుకే 1988లో నాసాలోని రీసెర్చి సెంటర్‌లో సైంటిస్ట్‌గా చేరిన కల్పన అయిదేళ్ళకే ఎన్నో పరిశోధనలు చేసి కాలిఫోర్నియా ఓవర్ సెట్ మెథడ్స్ వైస్ ప్రెసిడెంట్‌గా ఎన్నికైనారు. 1995లో నాసా వ్యోమగామి అభ్యర్థిగా ప్రకటించింది. 15 మంది వ్యోమగాములు కలసి కల్పన అంతరిక్షంలోకి వెళ్ళేందుకు మూడేళ్ళపాటు శిక్షణ తీసుకున్నారు. 1997లో ఎస్టిఎస్-87లో అంతరిక్షం పైకి వెళ్ళారు. 1997, నవంబరు 19న మిషన్ స్పెషలిస్టుగా ఆరుగురు సభ్యులు గల చోదక సిబ్బందిలో ఒకరుగా 4వ యు.ఎస్.మైక్రో గ్రావిటీ పేలోడ్ ఫ్లైట్‌లో కొలంబియా ఎస్టిఎస్-87 మీద అంతరిక్షయానం చేసి సూర్యుని వెలుపలి వాతావరణాన్ని అధ్యయనం చేశారు.



రెండవసారి అంతరిక్ష యానాన్ని చేసే అవకాశం కూడా ఆమెకు లభించింది. 2003, జనవరి 16న ఎస్టిఎస్- 107 కొలంబియా స్పేస్ షటిల్‌లో 16 రోజుల అంతరిక్ష పరిశోధనకు అంతరిక్షంలోకి వెళ్లడానికి నిర్ణయం జరిగింది.

**నాసా కెరీర్**1995లో వ్యోమ గామి కార్పస్‌లో చేరారు మరియు 1996లో మొదటి సారిగా అంతరిక్ష యానం కోసం ఎన్నికైయ్యారు. దాన్ని ఎస్టిఎస్-87 అని, కొలంబియా వ్యోమనౌక అని అంటారు. ఆమె మొదటి స్పేస్ ప్రయాణం 1997 నవంబర్ 19న స్పేస్ షటిల్ కొలంబియా ఎస్టిఎస్ -87లో ఆరు వ్యోమగాముల సభ్యులతో మొదలైంది. చావ్లా భారతదేశంలో పుట్టి అంతరిక్షంలోకి ఏగిన తొలి మహిళ మరియు భారత దేశ సంతతిలో అంతరిక్షయానం చేసిన రెండో వ్యక్తి. ఈమె, 1984లో సోవియట్ స్పేస్ క్రాఫ్ట్‌లో అంతరిక్షయానం చేసిన వ్యోమోగామి రాకేశ్ శర్మాను అనుసరించారు. ఆమె మొదటి విధిలో, చావ్లా భూగ్రహం చుట్టూ 252 సార్లు మొత్తం 10.4 మిలియన్ మైళ్ళ దూరాన్ని 360 గంటలకన్నా ఎక్కువ సేపు ప్రయాణం చేసారు. ఎస్టిఎస్-87 ముగింపు పనులు పూర్తి అయిన తర్వాత, వ్యోమగాముల ఆఫీసులో చావ్లాను సాంకేతిక స్థా నంలో నియమించారు. ఇక్కడ ఈమె పనిని గుర్తించి, సహుద్యో గులు ప్రత్యేకమైన బహుమతిని ఇచ్చారు. 2000లో, ఎస్టిఎస్-107 ఈమెను రెండవ సారి అంతరిక్ష యానం చేయటానికి మిగిలిన సభ్యులతో పాటు ఎన్నుకున్నారు.

1991లో భర్తతో కలసి చావ్లా, తన కుటుంభ సభ్యులతో సెలవలు గడపటానికి చివరిసారిగా భారతా దేశం వచ్చారు. వివిధ కారణాల వల్ల, చావ్లా వ్యోమగామి ఐన తర్వాత భారతదేశం రమ్మని ఆహ్వానించినప్పటికి ఆమె దానిని అనుసరించలేక పోయారు.

**అవార్డులు** మరణానంతర గౌరవాలు; కాంగ్రెషనల్ స్పేస్ మెడల్ అఫ్ ఆనర్, స్పేస్ ఫ్లైట్ మెడల్, విశిష్ట సేవా మెడల్, డిఫెన్స్ విశిష్ట సేవా మెడల్.

**జ్ఞాపకార్ధం** కల్పనా చావ్లా స్మృతి చిహ్న విద్యార్థివేతనం, టెక్సాస్ విశ్వవిద్యాలయంలోని భారతదేశ విద్యార్థుల సంఘం ప్రతిభావంతులై పట్టా పుచ్చుకున్న విద్యార్థులకు విద్యార్థి వేతనం కార్యక్రమాన్ని ప్రవేశపెట్టింది.

# ఘుమ ఘుమలు

## మసాలా పీతల వేపుడు



కావలసిన పదార్థాలు
పీతలు : అరకిలో
టమాటాలు : రెండు
కొబ్బరి ముక్కలు : కప్పు
గసగసాలు : రెండు టీ స్పూన్లు (నానబెట్టాలి )
కారం : రెండు టీ స్పూన్లు
ఉప్పు : సరిపడా
నూనె : కప్పు
కొత్తిమీర : చిన్న కట్ట
మషాల : అర టీ స్పూన్
దనియాలు : టీ స్పూన్
జీలకర్ర : టీ స్పూన్
పచ్చిమిర్చి : మూడు
మిరియాలు : పావు టీ స్పూన్
పసువు : పావు టీ స్పూన్
కరివేపాకు : రెండు రెమ్మలు
అల్లం వెల్లుల్లి పేస్టు : టీ స్పూన్

తయారుచేయు విధానం :

పీతలు శుభ్రం చేసి కొద్దిగా ఉప్పు, పసువు వేసి ఉడికించి పక్కన పెట్టాలి.

మిక్సి జార్లో నానబెట్టిన గసాలు, ధనియాలు, మిరియాలు, జీలకర్ర వేసి మెత్తగా అయ్యేలా మిక్స్ చెయ్యాలి.

తరువాత దానిలోనే కారం, ఉప్పు, మిర్చి, కొబ్బరి ముక్కలు, టమాటాలు, అల్లం వెల్లుల్లి పేస్టూ, గరంమషాల వేసి కొద్దిగా నీళ్ళు పోసి మెత్తగా రుబ్బాలి.

స్టవ్ మీద కళాయి పెట్టి నూనె వేడి చేయాలి. కాగాక కరివేపాకు వేసి వేగాక రుబ్బిన మషాల ముద్ద వేసి గరిటతో కలువుతూ మంచి వాసనవచ్చే వరకు వేయించాలి.

ఇప్పుడు ఉడికించిన పీతలు వేసి చిన్నమంటమీద వేయించాలి. చక్కటి వాసన వచ్చే వరకు వేయించి కొత్తిమీర జల్లి ఒకసారి కలిపి స్టవ్ ఆపాలి.



## పచ్చిరొయ్యలు, వంకాయ కూర

కావలసిన పదార్ధములు పచ్చిరొయ్యలు : అర కేజీ
అల్లం వెల్లుల్లి పేస్టు : టీ స్పూన్
గరం మసాలా : టీ స్పూన్
కొత్తిమీర : కొద్దిగా
వంకాయలు : ఒకపావుకిలో
ఉల్లిపాయ : ఒకటి
పచ్చిమిర్చి : నాలుగు
నూనె : రెండు టేబుల్ స్పూన్లు
కారం : టీ స్పూన్
ఉప్పు : సరిపడ
పసువు : పావు టీ స్పూన్
కరివేపాకు : రెండు రెమ్మలు తయారుచేయు విధానం :

పచ్చి రొయ్యలు వలిచి శుభ్రంగా కడిగి కొద్దిగా ఉప్పు,పసువు,వేసి కలిపి స్టవ్ మీద పెట్టి నీరు పోయేంత వరకు ఉడకబెట్టి దించి పక్కన ఉంచాలి.

వంకాయను ముక్కలుగా కోయ్యాలి. ఉల్లి, పచ్చిమిర్చి ముక్కలుగా చెయ్యాలి.

స్టవ్ వెలిగించి బాండి పెట్టి నూనె వేడి చేసి ఉల్లి, మిర్చిముక్కలు వేసి వేగనిచ్చి అల్లం వెల్లుల్లి పేస్టు వేసి పచ్చివాసన పోయే వరకు వేపి వంకాయ ముక్కలు వేసి రెండునిము షాలు మగ్గనివ్వాలి.

మూతతీసి వుడికించిన రొయ్యలు వేసి రెండునిముషాలు వేయించి కారం, ఉప్పు, పసువు వేసి కలిపి చిన్నగ్లాస్ నీళ్ళు పోసి పదినిముషాలు వుడక నివ్వాలి.

కూర రెడీ అవ్వగానే గరంమషాలా, కొత్తిమీర చల్లి కలిపి మూతపెట్టి స్టవ్ ఆపాలి. అంతే పచ్చిరొయ్యలు, వంకాయ కూర రెడీ.

## బంగాళాదుంప మసాలా కూర



కావలసిన పదార్ధాలు :
బంగాళాదుంపలు : పావుకేజీ
జీలకర్ర : అర టీ స్పూన్
మెంతులు : పావు టీ స్పూన్
పసువు : పావు టీ స్పూన్
కారం : అర టీ స్పూన్
ఉప్పు : సరిపడా
నూనె : ఒక కప్పు
ఉల్లిపాయ : ఒకటి
పచ్చిమిర్చి : మూడు
ఆవాలు : టీ స్పూన్
ఎండిమిర్చి : నాలుగు
వెల్లుల్లి రెబ్బలు : నాలుగు
కరివేపాకు : రెండు రెమ్మలు

తయారుచేయు విధానం :

ఆవాలు, జీలకర్ర, మెంతులు, ఎండి మిర్చి విడివిడిగా వేపి ఉంచాలి.

ఇప్పుడు బంగాళాదుంపలు కడిగి పొట్టుతీసిన ముక్కలు నీళ్ళలో వేసి పక్కనవుంచాలి.

స్టవ్ వెలిగించి పాన్ పెట్టి నూనె వేడి చెయ్యాలి.

నూనె కాగిన తరువాత బంగాళాదుంప ముక్కలు వేసి ఎర్రగా వేయించి పక్కన పెట్టాలి.

ఇప్పుడు పొడిగా వేపి ఉంచిన మెంతులు, జీలకర్ర, ఆవాలు, మినపప్పు, ఎండిమిర్చి, వెల్లుల్లి అన్నికలిపి వీటికి చింతపండు చేర్చి మెత్తగా నూరాలి.

ఇప్పుడు ముక్కలు వేయించిన పాన్ లో రెండు టీ స్పూన్లు నూనె వేడి చెయ్యాలి.

కాగాక కరివేపాకు, పచ్చిమిర్చిముక్కలు, ఉల్లిముక్కలు వేసి దోరగా వేగాక పసువు, ఉప్పు వేసి నూరిన మసాల వేసి వేయించాలి.

ఒకసారి కలిపి, వేయించిన బంగాళాదుంప ముక్కలు వేసి కలిపి ఒక నిముషం ఆగి స్టవ్ ఆపాలి.

అంతే బంగాళాదుంపల మసాలా కూర రెడి.



తనకి తాను యజమాని కాలేని మనిషి ఎన్నటికీ స్వతంత్రుడు కాలేడు - ఎపిక్టెటస్

కథ

# కుక్క కాటుకు...

గోదావరి తీరం కథలు

**మాస్టారూ అసలు నాకే పాపం తెలీదండీ! ఆ భూపతిరావే నన్ను దగ్గరకు పిలిచి లవ్ లెటర్ చదువుకోమని ఇచ్చాడు. అంతకంటే నాకేం తెలీదండీ! దానికి తోడు క్లాసు విద్యార్థులతో ఏం చెప్పాడోగాదనీ బోర్డు మీద మా ఇద్దరి పేరూ వ్రాశారు. అసలా లెటరు నేను విప్పలేదు. వెంటనే చించిపారేశాను...అంటూ వెక్కి వెక్కి ఏడుస్తూ వేదానందంతో చెప్పింది సరళ.**

జరుగుతున్నదంతా పక్కనున్న అతని కొలీగ్స్ భీమారావ్, పట్టాభి, గోకర్ణం చూశారు. వాళ్లు పేరుకు ఎమ్మేలు, ఎమ్మెస్సీలు పాసరయ్యారన్నమాటేగానీ సంస్కారం శూన్యమైన లెక్చరర్లేనని చెప్పాలి. ఎందుకంటే వేదానందం మంచి లెక్చరర్ అని అందరూ గౌరవిస్తారు. ఏదోవిధంగా అతగాడి మీద బురద జల్లుదామనుకుని ఓ నిశ్చయానికొచ్చారా శుంఠత్రయం.

ఇంటర్వెల్ బెల్ మోగింది. సిగరెట్ తగలేస్తూ స్టాఫ్ రూమ్‌లోనికొస్తూ పట్టాభి, భీమారావుతో...చూశావయ్యా భీమారావ్! కొడితే ఏనుగు కుంభస్థలాన్ని కొడతాడయ్యా వేదానందం లేకపోతే ఆ ఎస్.ఐ.గారమ్మాయితో సరళ స్నేహమంటే మాటలా...అయినా పెద్దకుండకే ఎసరు పెడుతున్నాడులే! అంటూ ఆగాడు..గోకర్ణం కలగజేసుకుని ..అడ్రస్‌లేని పేకాటమేళాన్ని వెనకేసుకుని తిరగమంటావా ఆయనగార్ని...అంటూ పట్టాభికి చురకవేశాడు.

సీరియస్‌గా ఇండియన్ ఎక్స్‌ప్రెస్ చదువుతున్న వేదానందం ఆ ముక్కలు విని ఈ విసుర్లన్నీ తనపైనే అని గ్రహించగలిగాడు. కారణం వాళ్లు చూస్తుండగానే ఎస్.ఐ. కూతురు సరళతో తాను మాట్లాడినందుకే వాళ్ల బాధ. వీళ్ల నోళ్లు మూయించాలంటే ఒక్కటే మార్గం అనుకుని సీట్లోంచి లేచాడు. తన ఆల్మైరా తీసి వాళ్ల ముగ్గుర్నీ జూనియర్ ఇంటర్ పిల్లలు చంపుతామని బెదిరిస్తూ రాసిన ఉత్తరాలు తీసి చదవమని వారిచేతికిచ్చాడు. అవి చదివి వారు ఒకళ్ల ముఖాలు ఒకళ్లు చూసుకున్నారు. భీమారావ్ వేదానందంతో...ఇవెప్పుడొచ్చాయి...నువ్వే కిట్టక రాయించి పెట్టుకుని ఉంటావు...అన్నాడు.

....బుద్ధి లేకుండా నోటికొచ్చినట్లుగా మాట్లాడకు. అంత ఖర్మ నాకేం పట్టలేదు. వాళ్లని పిలిపించమంటారా? అంటూ గట్టిగా అరిచాడు గోకర్ణం. భీమారావ్, పట్టాభి ముగ్గురూ కాస్త తగ్గుతూ వేదానందం దగ్గరకు వెళ్లి ఈ ఉత్తరాలు మాకు విద్యార్థులు రాసినట్లు ఎవరితోనూ చెప్పకు...బుది గడ్డితిని ఏదో తెలీక వాగాం! అసలిటువంటి విషయాలు బైటకి పొక్కితే మా పరువులు పోతాయి...అంటూ ఆ ఉత్తరాల్ని చించి దూరంగా పారేశారు.

...అలా రండి దారికి...ఆ ఉత్తరాలు వచ్చినప్పుడల్లా నేనే తీసుకుని నలుగుర్లో మీ పరువు పోకుండా జాగ్రత్త పెట్టబట్టి, వాళ్లని పిలిచి సర్ది చెప్పబట్టి, మీ బ్రతుకులింకా నిలబడ్డాయి. లేకపోతే ఈ పాటికి మీ పని..అంటూ ఏదో అనబోయి ఆగిపోయాడు. ఈ లోగా గంట మ్రోగింది. మిత్రత్రయం ముగ్గురూ తొందరగా... వస్తాం! మాకు క్లాసులున్నాయి...అంటూ ఎవరిదారిన వాళ్లు భయం భయంగా వెళ్లిపోయారు.

సరళకు ఉత్తరం ఇచ్చిన భూపతిరావుని వేదానందం స్టాఫ్ రూమ్‌కి పిలిపించాడు. భయపెట్టి విషయం ఆరాతీస్తే ఆ ఉత్తరం వ్రాయమని పురికొల్పిందీ ఆ కేసు మీ దగ్గరకే వస్తుందనీ, దాంతో వాళ్లు నాన్నగారికి మీ గురించి చెప్పి ఏదోలా పనిష్ చేయిద్దామని, అప్పుడు మిమ్మల్ని నయాగీ చేయవచ్చునన్న భీమారావ్, పట్టాభి, గోకర్ణం గార్లు కలిసి ఆ ఉత్తరం వ్రాయించినట్లు చెప్పాడు. భూపతిరావు, వేదానందం ప్రిన్సిపాల్ దగ్గరకి తీసుకెళ్లి అతని నోటితోనే విషయం అంతా చెప్పించాడు. సరళ తండ్రి ఎస్.ఐ.గారికి వాళ్ల విషయం తెలియజేసతే ఆయన యాక్షన్ తీసుకుంటాడు...



అంటూ కోపంతో అరిచాడు ప్రిన్సిపాల్. వేదానందం అలా చేస్తే కాలేజీ పరువు పోతుందని ఆపు చేయించాడు. ప్రిన్సిపాల్ దుష్టత్రయాన్ని దగ్గరకు పిల్చి వాళ్ల తప్పులు తెలియపరిచి ఇకనైనా బుద్ధిగా ఉండమని చెబుతూ ఇటువంటి పనులు ఇటుపై చేయమని అండర్‌టేకింగ్ లెటర్లు వ్రాయించి పుచ్చుకున్నాడు.

ఆ రోజు నుండీ, వేదానందం పేరు చెబితే భీమారావ్, పట్టాభి, గోకర్ణాలకు సింహం స్వప్నంలోకి వచ్చినట్లుగా భయపడిపోయేవారు.

–డా. మంతెన సూర్యనారాయణ రాజు

# శ్రమలో సుఖం



ఒకనాడు అక్బర్ పాదుషా తన మంత్రి బీర్బల్ తో కలిసి వేటకు బయలుదేరాడు. అది చలికాలం. చలి విపరీతంగా ఉంది. కొంతదూరం వెళ్ళిన తర్వాత వాళ్ళ కు మార్గం ప్రక్కన ఒక పేదవాడు పడుకుని కనిపిం చాడు. ఆ మనిషి శరీరం మీద ఒక చిరిగిన అంగీ తప్ప మరే వస్త్రం లేదు.

అక్బర్ ఆ మనిషిని పరీక్షగా చూసి, బీర్బల్!ఈ వ్యక్తి మరణించినట్లున్నాడు కదూ? అని ప్రశ్నించాడు. బీర్బల్ ఆ వ్యక్తి దగ్గరకు వెళ్ళి పరీక్షగా చూసి, లేదు ప్రభూ! ఈ వ్యక్తి మరణించలేదు. ఆదమరచి నిద్రపోతున్నాడు, అన్నాడు.

బీర్బల్ మాటలపై అక్బర్‌కి నమ్మకం కలుగలేదు. ఎవరికైనా నిద్రపడుతుందా? క్రింద పరుపులేదు. కప్పుకోవడానికి కంబళిలేదు క్రింద రాళ్ళు, రప్పలు, పైన చలి యింత చలిలో విశ్రాంతిగా నిద్రించడం కేవలం ధనికులకే సాధ్యపడుతుంది. ఇతడు నిశ్చయంగా మరణించాడు అన్నాడు.

లేదు ప్రభూ! ఇతను మంచి నిద్రలో ఉన్నాడు. ఇటువంటి నిద్ర మీకూ, నాకూ కూడా పట్టదు చెప్పాడు బీర్బల్.

అక్బర్ ఆ వ్యక్తి దగ్గరకు వెళ్ళి పరిశీలనగా చూశాడు. ఆ మనిషి గాఢనిద్రలో ఉన్నట్లుగా గ్రహిం చి ఆశ్చర్యపోయాడు. ఆయన బీర్బల్‌తో బీర్బల్! నువ్వన్నట్లుగానే ఈ వ్యక్తి గాఢనిద్రలో ఉన్నాడు. కానీ యితనికి ఈ రాళ్ళ మీద యింత చలిలో ఎలా నిద్ర పట్టిందో నాకు అర్థం కావడం లేదు అన్నాడు.

జహాపనా! ధనికుడై ఉండడానికి నిద్ర పట్టడానికి ఏమీసంబంధంలేదు. నిద్ర కష్టపడితేనే వస్తుంది. ఈ పేదవాడు కష్టపడి పని చేసి అలసిపోయాడు అందువల్లనే యితనికి గాఢనిద్ర పట్టింది. ఇటువంటి సుఖనిద్ర కష్టపడితేనే లభిస్తుంది అన్నాడు బీర్బల్ .

బీర్బల్ మాటలపై అక్బర్‌కు నమ్మకం కలుగలేదు. అది కాదు బీర్బల్ ఈ వ్యక్తికి ధనవంతుల ఆహార పానీయాలూ, నిద్రపోవడానికి హంసతూలికా తల్పాలు వుంటే ఇతడు ఇంతకంటే గా ఢంగా నిద్రపోగలడన్నాడు. హుజూర్! మీరు అన్న మాటలు నిజంకావు. కావాలం టే ఇతనిని కొంతకాలం ధనవంతునిగా చేసి చూడండి అన్నాడు బీర్బల్ .తన మాటలే నిజమని నిరూపించాలని నిశ్చయిం చుకున్నాడు అక్బర్ చక్రవర్తి. ఆ వ్యక్తిని నిద్ర నుండి లేపి తన వెంట రాజభవనానికి తీసుకువెళ్ళాడు. ఆ వ్యక్తి నివసించడానికి సకల సౌకర్యాలతో ఒక ప్రత్యేక భవనం ఏర్పాటుచేశాడు. రుచికరమైన ఆహార పానీయాలు, విశ్రాంతి తీసుకోవడానికి కావలసిన హంసతూలికాతల్పం వగైరా అన్ని ఏర్పాట్లు చేయిం చాడు.కష్ట పడి కాయకష్టం చేసుకునే ఆ వ్యక్తికి ఆ రాజ భవనంలో తినడం విశ్రాంతి తీసుకోవడం తప్ప వేరే విధంగా పక్షంరోజులు గడిచాయి. ఒకనాడు అక్బర్ ఆ వ్యక్తిని గురించి బీర్బల్‌ని అడిగాడు.ప్రభూ! ఆ నకిలీ ధనికుడికి మూడు దినా లుగా జ్వరం అని చెప్పాడు.అక్బర్ ఉలిక్కిపడ్డాడు, అంటే అతనికి విశ్రాంతి లేదన్నమాట. ఎవరి నిర్లక్ష్యంవల్ల ఇలా జరిగింది? అని ప్రశ్నించాడు.

జహాపనా! నాలుగు రోజుల క్రితం సాయంత్రం ఈయన బండిలో కూర్చుని షికారు వెళ్ళాడు. దారిలో చలిగాలి తగిలింది. దాంతో అతనికి జలుబు చేసి జ్వరం వచ్చింది అని చేప్పాడు బీర్బల్ .

చలి నుండి రక్షించుకోడానికి ఆ సమయంలో అతని దగ్గర కంబళి లేదా? అని ప్రశ్నించాడు అక్బర్. లేకేం ప్రభూ! ఆ మనిషి మీద తమకు అపార దయ ఉంది ఇంక వస్త్రాలకు లోటేమిటి? అతని తల నుండి కాళ్ళ వరకూ ఉన్ని వస్త్రం కప్పి ఉంది. అయి నా అతనికి జలుబు చేసింన్నాడు బీర్బల్.అతనికి నిద్ర బాగా పడుతున్నది కదూ! అడిగాడు అక్బర్.ఏపూట సరైన నిద్రలేదు.హంసతూలికా తల్పం మీద విశ్రమించిన పిదపనౌకర్లు కాళ్ళుపడితే కాసేపు నిద్ర పోగలుగుతున్నాడని చెప్పాడు బీర్బల్.

ఏం? ఎందుకని?అక్కడ రోడ్డు ప్రక్కన చిరిగిన బట్టలతో పడుకున్నప్పుడు చలివేయలేదు.ఇక్కడ ఉన్ని వస్త్రం కప్పుకున్నా చలి వల్ల జలుబు చేసింది. అక్కడ అతను రాళ్ళ మీద హాయిగా నిద్రపోగలిగాడు. ఇక్కడ హంసతూలికా తల్పం మీద పడుకున్నా నిద్రపట్టడం లేదు. ఎంత ఆశ్చర్యం? విస్మయపడ్డాడు అక్బర్. దీనిలో ఆశ్చర్యపోవడానికి ఏమీలేదు ప్రభూ! అతడు పాపం ధనికుడై కష్టాల పాలయ్యాడే అన్నాడు బీర్బల్ . రాళ్ళురప్పలపై హాయిగా నిద్రించిన వ్యక్తి హంసతూ లికా తల్పం మీద నిద్రించలేకపోతున్నాడు. ఇది ధనికుడైనందు వలన కలిగిన శిక్ష.ఇంతకు ముందు ఇతడు పగలంతా కష్టపడి పనిచేసేవాడు. అందువలన అతని శరీరం ఆరోగ్యంగా ఉండేది. అతనికి మంచి నిద్రపట్టేది. ఇప్పుడు మీరు ఇతనికి విశ్రాంతినిచ్చి సుకుమారంగా తయారు చేశారు. మామూలు చలి, వేడి కూడా ఇతను ఇప్పుడు భరించలేకపోతున్నాడు అన్నాడు బీర్బల్.అక్బర్‌కు ఇప్పుడు కూడా బీర్బల్ మాటలపై నమ్మకం కలుగలేదు. ఆ రాత్రి ఆయన బీర్బల్‌ని వెంట బెట్టుకుని ఆ నకిలీ ధనవంతుడున్న భవంతికి వెళ్ళాడు.

అక్కడ ఆ వ్యక్తి మంచం మీద నిద్రపట్టక అవస్థపడుతున్నాడు. అక్బర్ ఆ వ్యక్తికి ఎందుకని నిద్రపట్టడం లేదని ప్రశ్నించాడు బీర్బల్‌ని.

జహాపనా! అతని పక్కమీద ఏదో ఉండి గుచ్చుకుంటోంది. అందుకే అతనికి నిద్ర పట్టలేదు అన్నాడు బీర్బల్.

బీర్బల్ లోపలికి వెళ్లి అతని తల్పాన్ని పరీక్షించాడు. దుప్పటి కింద ఒక ప్రత్తి గింజ కనిపించింది. దాన్ని అక్బర్‌కి చూపించి చూడండి ప్రభూ! దీని కారణంగా ఈ కొత్త ధనికుడికి నిద్రపట్టడం లేదు. ఇంతకు ముందు ఇతనికి రాళ్ళు కూడా గుచ్చు కోలేదు. ఇప్పుడు ఈ చిన్న విత్తనం ఇతనికి కష్టం కలిగింది. మీరు ఇతని చేత్తో పక్కకూడా దులపనివ్వడం లేదు. ఇది ధనికుడైనందుకు ప్రాప్తించిన శిక్ష. కష్టపడి పనిచెయ్యకపోవడమే దీనికి కారణం అని చెప్పాడు.

అప్పటికి బీర్బల్ మాటలతో ఏకీభవించాడు అక్బర్. మరునాడు ఆయన ఆ వ్యక్తిని రాజ భవనం నుండి పంపించి వేస్తూ మనుపటి వలే కష్టపడి శ్రమించి సుఖంగా జీవించమని చెప్పాడు.


# గిలిగింతలు పెడితే నవ్వెందుకు వస్తుంది?

మన శరీరంలో ఎన్నో అవయవాలు, అవ యవ భాగాలు ఉన్నా, అందులో కొన్ని చాలా సున్నితమైనవి వుంటాయి. ఆ భాగాల్లో ప్రాణప్రదమైనవి, జీవానికి చాలా విశిష్టమైన అంతర్భాగాలు ఉంటాయి. ఉదాహరణకు చంకల కింది భాగంలో ఉన్న ఉరఃపంజరం (Chest) చాలా ముఖ్యమైనది. ఎందుకంటే అందులోనే జీవానికి అతి ముఖ్యమైన ఊపిరితిత్తులు, గుండె లాంటి భాగాలు ఉంటాయి. అలాగే మెడ భాగంలో మెదడుకు, శరీ రానికి అనుసంధానమైన నాడులు, రక్తనాళాలు, శ్వాస నాళం, ఆహార వాహికలాంటి కీలక భాగాలు ఉంటాయి. ఇలాంటి ముఖ్యమైన అవయవాలుండే భాగాల్లో బయట నుంచి ఎలాంటి స్పర్శ, లేదా వత్తిడి కలిగినా దానికి వెంటనే స్పందించి, నిరోధించే వ్యవస్థ శరీరంలో ఉంటుంది. ఆయా భాగాల్లో నాడీతంత్రులు బాగా విస్తారంగా ఉంటాయి. అందువల్లనే ఇతరులు ముట్టుకోగానే కితకితల రూ పంలో మెదడుకు సందే శాలు అందుతాయి. ఆ స్పర్శ, ఒత్తిడులను నివారిం చేందుకు మెదడు మన శరీరాన్ని పురికొల్పుతుంది. అందువల్లనే మనం చటు క్కున నవ్వుతూ తప్పించు కోడానికి ప్రయత్నిస్తాం.



ప్రతిభ, ప్రావీణ్యం, మేథస్సు అనేవి ఎప్పటికయినా బయటపడితీరుతాయి. -సిమర్స్

# సూర్య బుడత






## ఒక్కొక్కదానికి ఖర్చు ఎంత?

రామయ్య రూ 4,25,320 ఇల్లు కట్టాడు. ఇంటి స్థలం ఖరీదు ఆ ఇంటి కైనా మొత్తం ఖర్చులో 43% సమానం. కరెంటు కి ఖర్చు ఇంటి కైనా మొత్తం ఖర్చులో 18%, నల్లాలకు ఖర్చు ఇంటి కైనా మొత్తం ఖర్చులో 9% మిగిలిన 30% ఇంటి కట్టుబడి కి ఖర్చు. అయితే స్థలం ఖరీదు, కరెంటుకి, నల్లాలకి, మరియు ఇంటి కట్టుబడి కి ఖర్చు ఎంత?

జవాబు: స్థలం ఖరీదు రూ. 182887.60, కరెంటు కి రూ. 76557.60,
నల్లాలకు రూ. 38278.80, ఇంటి కట్టుబడికి రూ. 127596.00


చామర్తి వెంకట రామ కృష్ణ
1-9-714 /-201
అడిక్మెట్, హైదరాబాద్ 500044


## దారిని చూపండి



## అమాయకత్వం

భద్రపురం గ్రామంలో ఆనందాచారి అనే గురువు, భాస్కరం అనే శిష్యుడు ఉండేవారు. భాస్కరం చాలా అమాయకుడు. ఏ పని చెప్పినా సులువుగా అర్థం చేసుకోలేకపోయేవాడు. అయినా గురువుగారు శిష్యుడు అనాథ కావడంతో తన వద్దనే అట్టిపెట్టుకున్నాడు.


ఆనందాచారి కొత్త ఇల్లు కట్టుకుని గృహప్రవేశం చేశాడు. తర్వాత ఒక బండి తెచ్చి, బండిలో సామాన్లు పెట్టి శిష్యుడిని పిలిచి 'నాయనా! బండిలో సామాను తీసుకుని మనం కొత్త ఇంటికి వెళదాం! నేను బండి ముందు వెళుతుంటాను. నువ్వు బండి వెనుక నడుస్తూ కింద పడిపోయినవి తీసి బండిలో వేస్తూ ఉండు' అని చెప్పాడు 'అలాగే గురువుగారూ!' అన్నాడు భాస్కరం.

బండి బయల్దేరింది. ఆనందాచారి బండి ముందు వెళుతున్నాడు. భాస్కరం బండి వెనుక నడుస్తున్నాడు. బండి కొత్త ఇంటికి చేరుకుంది. సామాను దింపుదామని ఆనందాచారి వెనక్కు వచ్చి చూస్తే బండిలో సామాను నిండా పేడ ముద్దలు వేసి వున్నాయి. శిష్యుడిని పిలిచి 'ఇదేమిట్రా భాస్కరం! బండిలో సామాను మీద పేడ వేశావు?' అని అడగ్గా భాస్కరం అమాయకంగా 'గురువుగారూ! మీరే కదా కింద పడిపోయినవి తీసి బండ్లో వేయమన్నారు. దారి పొడవునా బండికి కట్టినఎద్దు పేడ కింద పడిపోతున్నదండీ, అందుకే తీసి బండిలో వేశానండీ' అని బదులిచ్చాడు.

శిష్యుడి అమాయకత్వానికి జాలిపడాలో, సామాను పాడైపోయినందుకు బాధపడాలో ఆనందాచారికి అర్థం కాలేదు. పాడైపోయిన సామాను పాడైపోయినందుకు బాధపడాలో ఆనందాచారికి అర్థం కాలేదు. పాడైపోయిన సామాను అంతా కడిగి శుభ్రం చేసే ప్రయత్నంలో పడ్డాడు ఆనందాచారి.

కథలోని నీతి: పెద్దలు చెప్పిన విషయంలో అర్థానిన చక్కగా గ్రహించి పనిచేయాలే తప్ప తెలివి తక్కువ పనులు చేయరాదు.

## తేడాలు గుర్తించండి



## రంగులు వేయండి



## వాత్సాయన



# ప్రేమలో పడితే

శీలా,జానీ ఈ తరం ప్రేమికులు. ప్రేమించడంలో కూడా తరాలు ఉంటాయా అని ప్రశ్నించుకుంటే...అవుననే సమాధానం వస్తుంది. అదేమంటే పెద్దవాళ్లు మా తరంలో అయితేనా...అంటూ దీర్ఘాలు తీస్తారు. ఎప్పటి తరానికి అనుగుణంగా అప్పటి జనాలు కాలానుగుణంగా ప్రేమిస్తునే ఉన్నారు...ప్రేమించబడుతూనే ఉన్నారు. ఇందులో ప్రధాన వస్తువు మాత్రం ప్రేమే..అయితే దానికి సరికొత్త టెక్నాలజీని జతచేసి మరీ చూపిస్తున్నారు. నేటి ఆధునిక ప్రేమికులు. అయితే ఇటువంటి ప్రేమపెళ్లిళ్లు...ఎంతవరకు హర్షణీయమంటే...

ఇంటర్‌నెట్ పుణ్యమా అని శీలా,జానీల పరిచయం ప్రేమగా మారింది. ప్రేమ కాస్తా ముదిరి పెళ్లిదాకా వచ్చింది. అంతదాకా బాగానే ఉంది. అయితే ఈ మధ్యన ఇటువంటి టెక్నాలజీ ఉపయోగించి పెళ్లిచేసుకున్నాడు ఓ ప్రబుద్ధుడు...తనొక సాఫ్ట్‌వేర్ ఉద్యోగిని అంటూ నకిలీ ఐడెంటిటీ కార్డులు కూడా చూపించి మరీ పెళ్లిచేసుకున్నాడు. ఆ తర్వాత ఫారిన్ అని ఇదని...ఆమె పుట్టింటివారినుంచి డబ్బులు గుంజి...చివరకు ఆ అమ్మాయిని ఒంటరిదాన్ని చేసి దాదాపు 10 లక్షల నగదు...నగలతో ఉడాయించేశాడు. మళ్లీ వేరే ప్రాంతం చేరుకుని పేరు మార్చుకుని అక్కడ కూడా ఇటువంటి దుకాణమే ఓపెన్ చేశాడు. దీనికి కావలసిన పెట్టుబడి కేవలం అతి తెలివితేటలే. వీళ్ల దగ్గర రకరకాల కంపెనీలకు సంబంధించిన ఐడి కార్డులు, అపాయింట్‌మెంట్ ఆర్డర్లు... అవసరం అనుకుంటే ఆ సంస్థలో కొందరితో పరిచయాలు...ఉండటానికి ఒక అపార్ట్‌మెంట్ సొంతంగా కూడా కొనుక్కుంటారు. మళ్లీ ఇక్కడ దుకాణం కట్టేసేముందు ఆ ఇల్లు వేరే వాళ్లకి అమ్మేసి...రాత్రికి రాత్రే ఉడాయించేస్తుంటారు.

ఇంకొక సంఘటనలో మహేష్‌కు ఒక అందమైన...తెలివైన ఒక అమ్మాయి ఇంటర్‌నెట్‌లో పరిచయం అయింది. ఆమె నెట్‌లో తన భర్త ఎంతో దుర్మార్గుడని...శాడిస్టని...అతనిని వదిలి మహేష్‌తో కలిసి ఉంటానని...ఒక వేళ మహేష్‌కు పెళ్లయి ఉంటే కూడా ఎటువంటి ఇబ్బంది కలిగించనని...కేవలం సహజీవనం సాగిస్తానని...ఏదైనా అతను చేసే కంపెనీలో ఉద్యోగం ఉంటే ఇప్పించమని...అలా మొదలైన ప్రస్థానం...చివరికి ఇద్దరూ కలిసి సరదాగా సినిమాలు...షికార్లు చేసే స్థాయికి వచ్చింది. ఒక రోజు మహేష్ తన ఇంట్లో వాళ్లు ఎవరూ లేని సమయంలో ఆమెను తన ఇంటికి రమ్మన్నాడు. ఏం జరిగిందో తెలియదుగానీ...మహేష్ మాత్రం తెల్లవార్లూ మత్తులో ఉన్నాడు. లేచి చూసుకుంటే విలువైన వస్తువులన్నీ కూడా మాయమయ్యాయి.


ఈ మధ్య ఓ అత్యుత్సాహం గల యువ జంట ఇద్దరూ కలిసి ఓ పథకం పన్నారు. అదేమిటంటే...మొగుడు తన భార్య ఫొటో నెట్‌లో చూపించి...ఈమెతో స్నేహం చేయాలని ఉందా...అంటూ మీరు నిత్యజీవితంలో విసిగి వేసారి ఉంటారు. ఒక్కసారి మీరు స్నేహం చేయాలని ఉంటే...ఈమెను ఇలా కాంటాక్ట్ చేయండి...అంటూ మెయిల్ ఇచ్చాడు. అది చూసి రాజస్థాన్‌లో ఓ వృద్ధ ప్రొఫెసర్ మనసు పీకి...అక్కడినుండి హైదరాబాద్‌కు ఆదరాబాదరాగా వచ్చేశాడు. వచ్చిందే తడవుగా ఆమె భర్త అతనిని మర్యాదగా రిసీవ్ చేసుకున్నాడు. ఉండటానికి రూమ్ ఎరేంజ్ చేశాడు. హోటల్‌లో బుక్ చేసిన రూమ్‌లో తన భార్యను కూడా తీసుకువచ్చాడు. ఇంకేం ఆమెను చూసిన ఆనందంలో మన వృద్ధ ప్రొఫెసర్ మనసు ఉప్పొంగింది. వెంట తెచ్చుకున్న ల్యాప్‌టాప్..సూట్‌కేస్ అన్నీ రూమ్‌లో పెట్టుకుని హాయిగా స్నానం చేశాడు. ఆ తర్వాత ఆమె భర్త అతనిని తన భార్య ఉంటుందని చెప్పి ప్రొఫెసర్‌ను వెంటబెట్టుకుని బయటకు షాపింగ్ చేసి వద్దామని వచ్చారు. గంటసేపు అక్కడ...ఇక్కడ...తిప్పి జనం మధ్యలోనుంచి ఆమె భర్త ఉడాయించేశాడు. విషయం తెలియని ప్రొఫెసర్ ఎక్కడికి పోతాడులే అనుకుని మళ్లీ ఆటోలో తను దిగిన హోటల్‌కి వచ్చి చూసుకునేసరికి లోపల పెట్టిన వస్తువులు ఏవీ లేవు. ఆమె కూడా లేదు. కింద హోటల్ వారికి తాను మోసపోయానని...తన సూట్‌కేసులో డబ్బులు కూడా ఉన్నాయని చెప్పడంతో...హోటల్‌వాళ్లు ఏర్పాటు చేసిన సిసి కెమెరాల సహాయంతో చివరికి ఈ హైటెక్ మోసపు యువజంటను పోలీసుల సాయంతో పట్టుకోగలిగారు. అయితే ఇలా నిత్యం మనకు ఎన్నో మోసాలు తెలియకుండానే జరిగిపోతున్నాయి. అందుకని...పెరిగిన టెక్నాలజీని చూసి ఆనందించాలో...ఈజీగా మోసపోతున్నామో బాధపడాలో కూడా తెలియని పరిస్థితిలో ఉన్నాము. అందుకే నేటి యువత ఈ నెట్ మాయలో పడకుండా జాగ్రత్తగా ఉండటం మంచిది.




## క్రైం స్టోరీ

# ఇది చోరీల కాలం

తెలుగు రాష్ట్రాలలో ఇతర రాష్ట్రాల దొంగలు పడ్డారు జాగ్రత్త. వేసవి సీజన్‌లో ఇళ్లను గుల్ల చేసేందుకు అంతరాష్ట్ర దొంగల ముఠాలు సంచరిస్తున్నాయి తస్మాత్ జాగ్రత్త, ఇంటికి వేసిన తాళం వేసినట్లే ఉంటుంది. వేసిన తాళం వేసినట్లే ఉంటుంది కానీ చోరీ జరిగిపోయింటుంది. తాళం కనిపించిన ఇంటిని టార్గెట్ చేసుకుని దొంగతనాలు చేసే ముఠాలున్నాయి జాగ్రత్త. ఇటీవల కాలంలో తెలుగు రాష్ట్రాలలో ఇళ్ల దొంగతనాల కేసులు అధికమవుతున్నాయి. ఏమాత్రం ఇంటి నుంచి బయటకు వెళితే దొంగలు ఇళ్లలోకి చొరబడి ఎంచక్కా చోరీలు చేస్తున్నారు. కష్టపడి సంపాదించిన సొమ్మును చోరమహాశయులు దోచుకుపోతున్నారు. కొన్ని సందర్భాల్లో కుటుంబ సభ్యులు ఇంట్లో ఉండగానే వారిని నిర్బంధించి,ఆపై బెదిరించి దోపిడీకి పాల్పడుతున్నారు. గత ఏడాదితో పోలిస్తే తెలుగురాష్ట్రాల్లో 35వేల దొంగతనాల కేసులు నమోదయ్యాయి. 2016 డిసెంబర్ నాటికి తెలుగురాష్ట్రాలలో 28వేల కేసులు నమోదయ్యాయి. తెలుగురాష్ట్రాలతో పాటు పొరుగున ఉన్న రాష్ట్రాల నుంచి దొంగల ముఠాలు చొరబడి చోరీలకు తెగ బడుతున్నారు. రాత్రి వేళల్లో పోలీసులు గస్తీ తిరుగుతున్నా మరోపక్క దొంగతనాలు జరుగుతూనే ఉన్నాయి. అంతేకాకుండా పగటి పూట దొంగతనాల సంఖ్య సైతం గణనీయంగా పెరుగుతూనే ఉన్నాయి. ఇటీవల కాలంలో ప్రకాశం జిల్లాలో ఒకే రోజు వరుసగా మూడు దొంగతనాలు చోటుచేసుకున్నాయి. అదేవిధంగా ఉమ్మడి రాజధాని హైదరాబాద్ నగరంలో దొంగతనాలు నిత్యం జరుగుతూనే వున్నాయి. ఖాళీగా ఉన్న ఇళ్లు చూస్తామని నమ్మబలికి ఆపై ఒంటరిగా ఉన్న మహిళలపై దాడీ చేసి ఇంట్లోని విలువైన వస్తువులు దొంగలించిన ఘటనలు అనేకం ఉన్నాయి. ఇదిలావుండగా పొరుగు రాష్ట్రాల నుంచి దొంగల ముఠాలు వచ్చి తెలుగురాష్ట్రాలలో నేరాలకు, దొంగతనా లకు పాల్పడుతున్నారు. ఇతర ప్రాంతాల నుంచి వచ్చే దొంగల ముఠాలు నెల రోజుల పాటు తెలుగు రాష్ట్రా ల్లోనే సంచరిస్తూ దొంగతనాలకు పాల్పడుతుం టాయి. ఈ ముఠాల్లో కుటుంబ సభ్యులంతా నేరాలకు పాల్పడేందుకు సిద్ధంగా ఉంటారు. ముఠాల్లో అనేక రకాలు ఉంటాయి. వారు చేసే దొంగతనాలను బట్టీ పోలీసులు వారు ఏ ముఠా వారన్నది గుర్తిస్తారు. వారు ఏ ప్రాంతం నుంచి వచ్చారో కనిపెట్టేస్తారు. పట్టణాల శివారులో మకాం వేసి అక్కడే వంటలు వండుకుని తింటారు. మహిళలు వంట, వసతి ఏర్పాట్లలో నిమగ్నం కాగా పురుషులు పట్టణంలో కొత్తగా ఏర్పడు తున్న కాలనీల్లో పర్యటించి పరిస్థితులను గమనిస్తారు. ఈ ముఠాలు రెండు మూడు రోజులకు ఒకసారి మకాం మార్చివేస్తూ ఉండటంతో పోలీసులకు వీరి ఆచూకీ తెలుసుకోవడం కష్టంగా మారు తోందని ఆవేదన వ్యక్తం చేస్తు న్నారు. మరికొందరు జిల్లాల్లో పర్యటిస్తూ దొంగతనాలు చేస్తున్నారు. ఇద్దరు, ముగ్గు రు కలిసి ఒక ముఠాగా ఏర్పడి చోరీలకు పాల్పడుతారు. తరచూ పోలీసులకు పట్టుబడి కొంతకాలం జైలు జీవితాన్ని కూడా గడుపుతారు. అయితే విడుదల అయిన తరువాత తిరిగి మళ్ళీ దొంగతనాలు చేస్తూ తిరుగుతుంటారు. వీరు ఎక్కువగి తాళం వేసి ఉన్న ఇళ్లలోనే దొంగతనాలు చేస్తుంటారు. కాగా దొంగతనం జరిగిన విధానాన్ని బట్టీ పోలీసులు దొంగలు ఎక్కడి నుంచి వచ్చారో తెలుసుకుని ఆయా ప్రాంతాల పోలీసు లకు హెచ్చరికలు చేస్తుంటారు. దొంగతనా లకు అలవాటు పడిన చాలా కుటుం బాలు తమ నివాసం ఉంటున్న ప్రాంతం, జిల్లాలో కాకుండా దూర ప్రాంతా లకు వెళ్ళి నేరాలకు పాల్పడుతున్నారు. పోలీసులు రాత్రి వేళల్లో గస్తీ తిరిగినా, ఎన్ని చర్యలు తీసు కున్నా దొంగతనాలు మాత్రం అరికట్ట లేకపోతున్నారు. ప్రధానంగా ఇళ్లకు తాళం వేసి రెండు మూడు రోజులకు మించి ఇతర ప్రాంతా లకు వెళ్లే కుటుంబాలు ముందుగానే ఈ విషయాన్ని సమీపంలోని పోలీస్‌స్టే షన్‌కు తెలియజే యడం వల్ల సదరు పోలీసులు ఆయా ఇళ్లపై నిఘావేసే అవకాశం ఉం టుంది. రాత్రి వేళల్లో పోలీసు వ్యాను ఒకటికి రెండు సార్లు ఆ కాలనీల మీదుగా వెళితే దొంగలు ఆ యా ప్రాంతాలలో నేరాలకు పాల్పడేం దుకు భయపడ తారు. అదే విధంగా కుటుంబ సభ్యులు ఉద్యోగాలు, వ్యాపారాల కారణంగా బయట తిరిగే పరిస్థితులు ఉంటే ఇంట్లో పెద్ద మొత్తంలో నగదుకానీ, నగలు కానీ విలువైన వస్తు వులు ఉంచకపోవడం మంచిదని పోలీసులు వివరిస్తు న్నారు. వాటిని బ్యాంకు లాకర్లదలో ఉంచుకోవాలని పోలీసులు సూచనలు చేస్తున్నారు.



ఇదిలావుండగా గత కొంతకాలంగా తెలుగు రాష్ట్రాలలో అంతరాష్ట్ర దోపిడీ దొంగల కార్యకలాపాలు అధికమయ్యాయి. మహారాష్ట్ర, చత్తీస్‌గడ్, ఒరిస్సా, కర్ణాటక, బీహార్ తదితర రాష్ట్రాలకు చెందిన దొంగలు తెలుగు రాష్ట్రాలపై దృష్టిసారించారు. సుమారు రెండు మూడు దశాబ్దాల నుంచి వీరి కార్యకలాపాలు తెలుగు రాష్ట్రాలలో జోరుగా సాగుతున్నాయి. ఇటీవల కాలంలో రవాణా మార్గాలు అభివృద్ధి చెందడంతో స్థానిక సమస్యలపైనే పోలీసులు ఎక్కువగా దృష్టి సారిస్తుండటం వీరికి కలిసివచ్చింది. గత పదేళ్లుగా తెలుగు రాష్ట్రాలలో జరిగిన భారీ చోరీలలో ఎక్కువగా ఇతర రాష్ట్రాల వారి పాత్ర ఉందని పోలీసులు రికార్డులు తెలియజేస్తున్నాయి. ఇక్కడ నేరాలు చేస్తూ సరిహద్దులు సులభంగా దాటి పోతుండటంతో వీరిని పట్టుకోవడం, ఆపై కనిపెట్టడం పోలీసులకు తలకు మించిన భారంగా మారింది. కాగా కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో అంతరాష్ట్ర దోపిడి దొంగలను పట్టుకునేందుకు భారీ ప్రాజెక్టులు చేపట్టారు. ఇందులో భాగంగా క్రైం క్రిమినల్ ట్రాకింగ్ నెట్‌వీ ర్కింగ్ సిస్టమ్ (సిసిటిఎస్‌ఎస్) విధానాన్ని రూపకల్పన చేశారు. దేశ్యాప్తంగా సుమారు 14 వేల పోలీసుస్టేషన్లతోపాటు సర్కిల్, సబ్‌డివిజనల్, జిల్లా, రేంజి, రాష్ట్ర స్థాయిల్లో ఒకదా నితో ఒకటి అనుసంధానం చేశారు. అయినప్పటికీ పూర్తిస్థాయిలో ఫలితాలు రావడం లేదని కొందరు పోలీసు ఉన్నతాధికారులు పేర్కొంటున్నారు.



చెన్నూరి నాగశ్రీధరశర్మ,
సీనియర్ జర్నలిస్టు

ప్రతిభ, ప్రావీణ్యం, మేధస్సు అనేవి ఎప్పటికయినా బయటపడితీరుతాయి. -సిమర్స్

## జాతకం

నా ఆర్థిక పరిస్థితి ఏం బాగోలేదు. గత నాలుగు నెలలుగా శాలరీ, నా ఉద్యోగ స్థితి ఎలావుం టుంది? భవిష్యత్తులో వేరే ఉద్యోగం దొరుకు తుందా?

**– కె. లక్ష్మీ కుమార్, నెల్లూరు**

మీరు ఇపుడున్న జాబ్‌లోనే కొంతకాలం ఉం డండి. 2014 నవంబర్ తర్వాత మార్పుం టుంది. ఈ సంవత్సరం సెప్టెంబర్ నుంచి బాగా నే ఉంటుంది.

పదార్థంగా అందించండి.

**'శ్రీరాజమాతంగ్యైనమః'** మంత్రాన్ని ప్రతి రోజు కనీసం గంట పఠించండి. ఇంట్లో ఏమైనా ఈశాన్య దోషాలుంటే సరిచేసుకోగలరు. వేలుకి రత్నాలేమైనా ఉంటే కొన్ని రోజులు తీసెయ్యడం చాలా మంచిది. ప్రతి మంగళవారం దేవాలయ సందర్శన చేయండి. 21 వారాలలో మంచి ఫలితాలుంటాయి.

**మేడమ్, నాకు ఉద్యోగం ఎప్పుడు దొరుకు తుంది?**

**– వెంకట్, ఏలూరు**

మీకు ప్రస్తుతం ఏలిన నాటి శని దశ నడుస్తు న్నది. అయినప్పటికీ ఈసంవత్సరం కన్నా వచ్చే సంవత్సరం ఫలితాలు బాగుంటాయి. పరిహారాలు పాటిస్తే అన్ని విధాలా మంచిది.

# తూర్పు ముఖమున్న ఇల్లు సరికాదు

కొన్ని పరిహారాలు పాటించడం మేలు. **'సుమంతో సుమంతో కార్తవీర్యార్జునాయనమః'** అనే మంత్రాన్ని రోజూ గంటసేపు జపించడం మేలు. ఏ రకమైన రత్నం ధరించవద్దు కొన్ని రోజులు. ప్రతి బుధవారం దేవాలయ సందర్శన మంచిది. వచ్చే సంవత్సరం నవంబర్ నుంచి రవి ప్రవేశం వలన స్థలమార్పు కూడా ఉంటుంది.

★★★

**నాకు ఉద్యోగం ఎప్పుడు దొరుకుతుంది? ప్రయివేటు ఉద్యోగం దొరుకుతుందా లేక ప్రభుత్వ ఉద్యోగం వస్తుందా?**

**– పింగళి శ్రీనివాస్, విజయవాడ**

గవర్నమెంట్ జాబ్ అవకాశాలు కొంచెం సుమా రుగా ఉన్నాయి. ఏ జాబ్ చేసినా మంచిదే చేసే అవకాశాలున్నాయి ముందు ముందు. అందుకు కొన్ని పరిహారాలు పాటించడం మేలు. ఉగాది సమయానికి వృత్తి, వివాహం వరుసగా సూచింపబడుతున్నాయి.

**పరిహారాలు...**

ఉండే ఇల్లు ఎట్టి పరిస్థితుల్లో వాయువ్య ముఖం (పశ్చిమ /ఉత్తరం) కాకూడదు. అలాగే వాయు వ్యంలో ఎలాంటి దోషాలు ఉండరాదు. బహుశా మీరుండే ఇంటికి ఈ రకమైన దోషా లు ఉంటే చూసుకోండి. వేలుకి 'ము త్యం' పనికిరాదు. కుడిచేతి ఉంగరం వే లుకి కెంపు, చూపుడు వేలుకి కనకపుష్య రాగం కలిపి ధరించండి. తూర్పు, ఈశాన్యం మీకు బాగుంటాయి.

తూర్పు ముఖమున్న ఇల్లు మీకు సరిపడదు. వీలైనంత వరకు మీ కార్యక్రమాలు 'పడమర' వైపు అయితే మంచిది. మీకు పడమర, ఉత్తరం పనికి వస్తాయి. ఇంద్రనీలం (1 కేరట్‌పైన) కుడిచేతి మధ్య వేలుకి ధరించండి. ప్రతి ఆదివారం దేవాలయ సందర్శన. సూర్య నమస్కారాలు చాలా మేలు. అరుణ, ఆదిత్య హృదయ పారాయణ మంచిది.

★★★

**నా డేట్ ఆఫ్ బర్త్ తెలియదు. నేను కోరుకున్న నెంబర్ 99. నేను ఏ పని చేసినా కలిసి రావడం లేదు. ప్రతి విషయంలో ఆటంకాలు ఎదురవు తున్నాయి. రావలసిన డబ్బులు రావడం లేదు. ఏం చేస్తే నాకు కలిసివస్తుందో చెప్పండి.**

**– మద్దినేని అంకమ్మ చౌదరి**

మీరు అడిగిన దాని ప్రకారం నడుస్తున్న సమయంలో తీవ్ర ఆటం కాలున్నాయి. చివరి క్షణంలో ఆశాభంగాలు వస్తున్నా యి. కొన్ని పరిహారాలు పాటించండి. ప్రతి గురువా రం, శనివారం దేవాలయ సందర్శన, శనివార నియమం, శనికి సంబంధించి 'నువ్వులు' దానం. రత్నా లు ధరించనవసరం లేదు. కొత్తగా ఇక ముందు ఎవరికీ అప్పులు ఇవ్వొద్దు. ఆరు వారాల పాటు ప్రతి గురువారం ఆవుకి అరటిపండు పెట్టండి.

★★★

**నా పుట్టిన తేదీ సరిగా తెలియదు. నేను 1996లో ఎంసీఏ పూర్తి చేశాను. ఇప్ప టికీ ఉద్యోగ స్థిరత్వం లేదు. తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్నాను. ప్రస్తుతం ఓ చిన్న కంపెనీలో తక్కువ**



**శాలరీకి పనిచేస్తున్నా ను. నాకు పర్మి నెంట్ ఉద్యో గం ఎప్పుడు లభిస్తుంది.**

**– జి.రామ్మోహన్**

లేని వారికి దానము ఇస్తు న్నట్లుగా భా వన చేయండి. వీలైతే పంచదార, బియ్యం పిండి కలిపి ఇంట్లో ఎక్కడన్నా కనీసం కొన్ని రోజులు చీమలకు ఆహార

మీ సందేహాలని క్లుప్తంగా (మనిషికి 1 ప్రశ్న మాత్రమే) ఈ క్రింది వివరాలు వ్రాసి పంపండి. (పుట్టిన తేదీ వివరాలు లేనివారు 108 లోగా ఒక సంఖ్య వ్రాసి పంపండి. ఇది ప్రశ్న పద్ధతి, మనిషికి ఒక్క ప్రశ్న మాత్రమే)

పేరు : ....................................
పుట్టిన తేదీ : ....................................
పుట్టిన సమయం : ............................
పుట్టిన ఊరు (మండలం) : ...................
ప్రశ్న : ....................................

పై వివరాలతో కూడిన లెటర్‌ను ఈ క్రింది అడ్రస్‌కు పంపండి...

**'జాతకం' 'సూర్య' ఆదివారం**

**SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, AyyappaSociety Opp: Hi-Tech City, Hyderabad - 500 072.**

## 12-3-2017 నుండి 18-3-2017 రాశిఫలం



**మేషం: Aries** (అశ్విని, భరణి, కృత్తిక - 1) :వ్యాపారా భివృద్ధి జరుగును. సంఘములో పలుకుబడి పెరుగుతుంది. ఉద్యోగస్తులకు ప్రమోషన్లు, కోరుకున్న చోటుకు బదిలీలు జరుగును. రాజకీయ రంగంలోని వారికి విశేషాభివృద్ధి కలుగును. విద్యార్థులకు ఉన్నత విద్యనభ్యసించే అవకాశం కలుగుతుంది. ఆది, సోమ, మంగళ, బుధ, గురువారములు అనుకూలిస్తాయి.



**వృషభం: Taurus** (కృత్తిక - 2,3,4, రోహిణి, మృగశిర - 1,2)::రాజకీయ రంగాల వారికి బాగుండును. బంధువుల సహకారం లభించును. చెడ్డవారితో చెలిమి వలన కొన్ని సమస్యలు వస్తాయి. నూతన వ్యాపారములు మొదలు పెట్టెదరు. విద్యార్థులు రాణింతురు. ఉద్యోగస్తులకు బదిలీలు జరుగును. అర్ధాష్టమ శనిగలదు. శ్రీ విష్ణువును పూజించుట మంచిది.



**మిథునం: Gemini** (మృగశిర -3,4 ,3,4, ఆరుద్ర, పునర్వసు-1,2,3) ఊహించని సంఘటనలు జరుగును. ఉద్యోగులకు అధికారుల వేధింపులు ఉండును. నూతన స్థలములందు వృత్తి, వ్యాపారములు చేస్తారు. ప్రభుత్వ రవాణా, విద్యుత్ శాఖ లందు పనిచేయువారికి బాగుండును. దానధర్మాలు చేయుదురు. క్లబ్బులు, లాటరీ రంగాలవారికి లాభించును.



**కర్కాటకం: Cancer**(పునర్వసు -4, స్థల వ్యాపారస్తులు ప్రత్యర్థుల కన్నా ముందుండి లాభాలు సంపాదిస్తారు. నిరుద్యోగులు, విద్యార్థులు పోటీ పరీక్షల్లో విజయం సాధిస్తారు. ఆరోగ్య విష యంలో ప్రత్యేక శ్రద్ధ అవసరం. కోర్టు సమస్యల నుండి విముక్తి లభిస్తుంది.కుటుంబ వ్యవహారాల్లో ఇతరులు జోక్యం చేసుకుంటారు.



**సింహం: Leo** (మఖ, పుబ్బ, ఉత్తర -1):గృహోపకరణములు కొంటారు. పలుకుబడి సంపాదించుటకు గట్టి కృషి చేయుదురు. ప్రకటన, విద్యా రంగాల వారికి అనుకూలంగా ఉండును. విద్యార్థులు కష్టపడి చదవాలి. ముఖ్య విషయములందు నిర్ణయములు వాయిదా వేయడం మంచిది. ఏల్నాటి శని గలదు. శ్రీ విష్ణువును, వెంకటేశ్వరుని పూజించుట మంచిది. ఆది, సోమ, మంగళ వారాలు అనుకూలంగా ఉండును.




**కన్య: Virgo** ( ఉత్తర - 2,3,4, హస్త, చిత్త -1,2):విద్యార్థులకు మంచి అభివృద్ధి కలుగును. రాజకీయ, సినీ, నాటక, ఇతర కళా రంగాల వారికి బాగుండును. అనుకున్న పనులు శ్రమ మీద జరుగును. పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు. ఆర్థికపరిస్థితి బాగుండును. శత్రువులను జయింతురు. వివాహాది శుభకార్యాలు జరుగును. బాకీలు వసూలు అగును. రైతులకు లాభదాయకం..



**తుల: Libra** (చిత్త -3,4, స్వాతి, విశాఖ -1,2,3)
రాజకీయ నాయకులకు పలుకుబడి పెరుగును. ఉద్యోగస్తులకు బదిలీలు, ప్రమోషన్లు లభించును. తలపెట్టిన పనులు సుఖాంతమవుతాయి. చేతి పనుల వారికి విశేష ధనలాభం కలుగును. గనులు, భూమి, రియల్ ఎస్టేట్ వ్యాపారులకు లాభించును. శుక్ర, శనివారములు అనుకూలించును.




**వృశ్చికం: Scorpio** (విశాఖ -4 అనూరాధ, జ్యేష్ఠ) రాజకీయ నాయకులకు బాగుండును. ధైర్యముగా, సాహసంగా ఉందురు. కొత్త స్నేహితులు పరిచయమవుతారు. గూఢాచారులకు బాగుండును. వివాహాది శుభకార్యములు జరుగును. పనులు, బాధ్యతలు సకాలంలో నెరవేర్చుదురు. మంగళ, బుధ వారాలు అనుకూలం. కార్మికులకు, చేతి పనివారికి ధనలాభం కలుగును.



**ధనుస్సు: Sagittarius** (మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ -1): వృత్తి వ్యాపారస్తులకు విశేష ధనలాభం కలుగును. వాహన లాభాలు కలుగును. నూతన గృహనిర్మాణం చేయుదురు. విద్యార్థులకు ఉన్నత విద్యనభ్యసించే అవకాశం వస్తుంది. పాపభీతి, దయ కలిగి యుందురు. దాన ధర్మాలు చేయుదురు. అందరి అభిమానం పొందుతారు. బుధ, గురువారాలు బాగుండును.



**మకరం: Capricorn** (ఉత్తరాషాఢ -2,3,4, శ్రవణం, ధనిష్ఠ -1,2): వృత్తి వ్యాపారములు సామాన్యంగా ఉండు ను. విద్యుచ్ఛక్తి, టెలిఫోను,నిర్మాణ రంగం వారికి బాగుం డును. స్వయం కృషి వలన లాభాలు కలుగును. ప్రయా ణాలు వచ్చును. స్నేహితులతో జాగ్రత్తగా వ్యవహరిం చవలెను. ఆర్థిక ఇబ్బందికలిగిననూ, సకాలములో ధనం లభించును. అనాలోచిత ప్రయాణములు చేస్తారు. అష్టమ శని గలదు. శ్రీ విష్ణువును ,శ్రీవెంకటేశ్వరుని పూజించాలి. అపవాదులు, అపోహలు కలుగును.



**కుంభం: Aquarius** (ధనిష్ఠ-3,4, శతభిష, పూర్వాభాద్ర- 1,2,3
ఆరోగ్యము బాగుండును. స్త్రీ స్నేహం లభించును. వ్యవసాయ దారులకు స్వల్ప లాభం. వృత్తి, పాల, ఉత్పత్తుల, వస్త్ర వ్యాపారులకు లాభించును. బంధుమిత్రులతో కలహాలు వచ్చును. అధిక ధన వ్యయం కలుగును. అనవసర ప్రయాణాలు వచ్చును. శ్రీ సుబ్రమణ్యేశ్వరుని ఆరాధించుట మంచిది.



**మీనం: Pisces** (పూర్వాభాద్ర -4,
ఈ రాశి అన్ని రంగాల వారికి అనుకూలంగా ఉండును. విశేష ధనలాభం కలుగును. శుభకార్యాలు జరుగుతాయి. గ్రామాధికారం సిద్ధించును. ఆది, సోమ, మంగళ వారాలు అనుకూలము.



న్యాయాన్ని, ధర్మాన్ని, సుఖ సంతోషాలను ఆఖరికి మనిషిలోని దైవత్వాన్ని కూడా యుద్ధం చంపివేస్తుంది. -చార్లెస్ వైనర్

ఆలయం

నడిరేయి ఏ జాములో స్వామి నినుచేర దిగివచ్చునో... తిరుమల శిఖరాలు దిగివచ్చునో... మముగన్న మాయమ్మ అలివేలు మంగ.. పతిదేవు ఒడిలోన మురిసేటి వేళ.. స్వామి చిరునవ్వు వెన్నెలలు కురిసేటి వేళ... అంటూ భక్త జనావళి స్వామివారి కరుణ తమమీద ఉండేలా చూడాలని అమ్మవారికి విన్నవించుకోవటం మామూలే..! అయితే ఈ అయ్యవారిని ఏడుకొండలూ ఎక్కి చూడలేకపోతేనేం.. స్వయంభువుగా ప్రత్యక్షమైన చిన్న తిరుపతి అయ్యవారి కరుణ తమమీద ఉంటే చాలదా అన్నట్లుగా పరమ పవిత్రమైన ద్వారకా తిరుమలను పశ్చిమగోదావరి వాసులు దర్శించుకుంటుంటారు.

# దేవదేవుని నిలయం ద్వారకా తిరుమల





పశ్చిమ గోదావరి జిల్లాలోని ఏలూరుకు 42 కిలోమీటర్ల దూరంలో ఉందీ దివ్యక్షేత్రం. ఇక్కడ ఒక చిన్న గుట్ట మీద శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయం ఉంది. గుట్ట కింద గ్రామాన్ని తిరుపతి అంటారు. తిరుమల తిరుపతి వేంకటేశ్వరునికి చెల్లించాలనుకున్న మొక్కుబడులు కూడా ఒక్కో సమయంలో అంతదూరం వెళ్ళలేని భక్తులు ఇక్కడనే స్వామివారికి మొక్కుబడులు తీర్చుకొంటూంటారు. భక్తులు విశేషంగా వస్తారు. దీనినే చిన్న తిరుపతి అని కూడా అంటుంటారు. ఇక్కడ వివాహ, ఉపనయనాది కార్యక్రమములు, అన్న ప్రాశనలు, వగైరాలు, తలనీలాల మొక్కుబడులు చెల్లించుకుంటుంటారు. శేషాచలము, అనంతగిరి అని పిలువబడే ఈ ద్వారకా తిరుమల క్షేత్ర మహత్యం బ్రహ్మాండ పురాణంలో పేర్కొన్నారు. ఇక్కడ ఒక కుంకుడు చెట్టుంది. ఈ చెట్టు



మీద గరుడ పక్షి కొన్ని సమయాల్లో వచ్చి వ్రాలుతుందట. ఆనాడు శ్రీవేంకటేశుడు తిరుపతి నుండి ద్వారకా తిరుమలకి వస్తారని ప్రతీతి. అక్కడ ద్వారక మహర్షి స్వామివారు నర్తిస్తుంటే ఒక వల్మీకం (వుట్ట) పెరిగిందని, ఆ వుట్టలో స్వామి వున్నట్లున్న పాద ముద్రికలు ఇప్పటికి కనబడుతున్నాయట. ఇక్కడ దొరికే ప్రతిశిల యందు సుదర్శన ముద్ర కన్పిస్తుంది. ఇది చాలా గొప్ప విశేషమయిన సంగతి. ఆలయ సింహద్వారములు వేసినా, మబ్బుపట్టి చీకట్లు కమ్ముకొన్నా ఆలయగోపురము నుండి ఒక దివ్యమైన జ్యోతి దర్శనమిస్తుంది. దగ్గర నుంచి అయితే చిన్న దీపంగాను 200 మీటర్ల దూరం నుంచి చూస్తే పెద్ద వెలుగుగానూ చూడవచ్చు. అందుకు కారణం ఈ పర్వతంలో తేజోమణి ఉన్నదని భక్తులభావన. స్వామి వారికి లక్షణమైన సువర్ణాభరణాలు చాలా వున్నాయి. అనేక ఉత్సవాలు అతివైభవంగా జరుగుతాయి. చిన్న తిరుపతిగా పేరొందిన ద్వారకా తిరుమల సుదర్శనక్షేత్రం. వేంకటేశ్వర స్వామి స్వయంభువుగా ఇక్కడి శేషాద్రి కొండ పై వెలిశారని చీమల పుట్టలో ఉన్న స్వామి విగ్రహాన్ని 'ద్వారక' అనే పేరు వచ్చిందని స్థలపురాణం. ఒకే గోపురం కింద రెండు విగ్రహాలు ఉండటం ఇక్కడి విశేషం. స్వామి అసలు విగ్రహం వక్షస్థలం వరకు మాత్రమే కనిపిస్తుంది. మిగతా భాగం కొండలోనే నిక్షిప్తమై ఉంది. కింది భాగంలో ఉన్న శ్రీ వారి పాదాలను పాతాళలోకంలో ఉన్న బలి చక్రవర్తి పూజించుకుంటాడని భక్తుల నమ్మిక. స్వామి వెనుక భాగంలో ఉండే పూర్తి విగ్రహాన్ని పదకొండో శతాబ్దంలో శ్రీమద్రామానుజుల వారు ప్రతిష్ఠించారని చెబుతారు. ప్రస్తుతం ఉన్న ఆలయాన్ని మైలవరం జమిందార్లు నిర్మించారు. గోదావరి జిల్లాల్లోనే ఒక రకమైన జ్ఞానదాన మహత్యం ఉందని ప్రతీతి. తిరుమల స్వామివారికి మొక్కిన మొక్కును చిన్న తిరుపతిలో తీర్చుకున్నా అదే ఫలం లభిస్తుందని భక్తుల విశ్వాసం. అయితే చిన్నతిరుపతిలో తీర్చుకునేందుకు మొక్కిన మొక్కును చిన్నతిరుపతిలోనే తీర్చుకోవాలని భక్తులు, స్థానికులు ప్రగాడంగా నమ్ముతుంటారు. ఇక్కడ స్వామివారిని కలియుగ వైకుంఠ వాసునిగా భావించి సేవిస్తారు.



**తిరుమల వెళ్లలేని భక్తుల దివ్యధామం**

